@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
MANA MI VARTA NEWS
మంగళవారం
08 సెప్టెంబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
www.mivaartanews.com
TGBIL/25/A0512
సంపుటి : 02
సంచిక :68
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జ్‌లు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE



# రణరంగం



అసెంబ్లీ వద్ద తోపులాట..తీవ్ర ఉద్రిక్తత

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోలీసుల మధ్య వాగ్వాదం

అక్కడే బైఠాయించి బీఆర్ఎస్ నిరసన..నినాదాలు

తోపులాటలో కిందపడిన నేతలు.. జగదీశ్‌రెడ్డికి అస్వస్థత

మహిళా నేతల ఆవేదన.. విలపించిన సునీతా లక్ష్మారెడ్డి

హరీశ్, కేటీఆర్ సహా నేతల అరెస్టు.. తెలంగాణ భవన్‌కు తరలింపు

బీఏసీ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన హరీశ్‌రావు

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలిరోజే తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డు కోవడం తోపులాటకు దారితీసింది. నేతలు కింద పడిపోవడం, అస్వస్థతకు గురికావడం, నిరసనలు, నినాదాలు, అదుపులోకి తీసుకోవడం వంటి ఘటనలకు దారి తీసింది. పోలీసుల తీరుపై బీఆర్ఎస్ మండిపడింది. సభలో అడుగు పెట్టక ముందే తమను అడ్డుకుని, తమ పార్టీ సభ్యులపై పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం దౌర్జన్యాలకు పాల్పడిందని ఆరోపించింది. పోలీసులు తమపై అనుచితంగా ప్రవర్తించారని, మహిళా ఎమ్మెల్యేల గొంతు పిసికారని, చీరలు లాగారనే ఆరోపణలతో వివాదం మరింత ముదిరింది. ఇది శాసనసభా? కౌరవసభా? అని బీఆర్ఎస్ నిలదీసింది. మరోవైపు పోలీసులతో జరిగిన వాగ్వాదం సందర్భంగా శాసనసభ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అధికార పక్షం మండిపడింది. సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ఈ మేరకు ప్రకటన చేశారు. సదరు సభ్యుడితో రాజీనామా చేయించి, ప్రతిపక్ష నేత బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ సభ్యులు కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్సీపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే తమపై జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాలని, హోంమంత్రిగానూ వ్యవహరిస్తున్న ఆయనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. స్పీకర్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశాన్ని ఆ పార్టీ బహిష్కరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళు_న్న క్రమంలో చోటుచేసుకున్న ఘటనలు అధికార కాంగ్రెస్, విపక్ష - మిగతా12లో


## ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవద్దు

- నిబంధనలు ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారు
- అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యేలను అడ్డుకోవడంపై కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్
- ఎమ్మెల్యేల విధులకు ఆటంకం కలిగించవద్దన్న హైకోర్టు
- అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనపై నివేదిక ఇవ్వాలని హోంశాఖకు నోటీసులు




హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకోవద్దని హైకోర్టు పోలీసును ఆదేశించింది. అసెంబ్లీ నిబంధనలను ఎమ్మెల్యేలు ఉల్లంఘిస్తున్నట్లు స్పీకర్ భావిస్తే, సభాపతిగా ఆయన తగిన చర్యలు తీసుకుంటున్నారని హైకోర్టు పేర్కొంది. అసెంబ్లీలోకి వెళ్లే సమయంలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేతో పాటు ఇతర ఎమ్మెల్యేలతో అనుచితంగా ప్రవర్తించిన పోలీసులెవరో గుర్తించి వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని హైకోర్టు ఆదేశించింది. హోంశాఖ జీపీకి నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను 21వ తేదీకి వాయిదా వేసింది. - మిగతా12లో



## కీలక ప్రతిపాదనలకు రక్షణ శాఖ పచ్చజెండా

- రూ.1.10 లక్షల కోట్లతో ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోళ్లు
- రూ. 1.10 లక్షల కోట్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోళ్ల ప్రతిపాదనలకు ఆమోదముద్ర
- ఎయిర్ రూట్ సర్వైలెన్స్ రాడార్ల స్థానంలో ఈ అత్యాధునిక ఆరుద్ర రాడార్లు
- అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ల కొనుగోలుకు డీఏసీ ఆమోదం

# చర్చకు మేం సిద్ధం

- అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని డిస్మిస్ చేయాలి
- ఇలాంటి వాటిని క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండదన్న ముఖ్యమంత్రి
- ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదని ఆవేదన
- కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



హైదరాబాద్

స్వతంత్ర భారతంలో సభాపతికి ఇలాంటి అవమానం గతంలో ఎప్పుడూ జరగలేదని, ఇలాంటి భాష వాడిన సభ్యుడిని డిస్మిస్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్? ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఖండించే అంశంపై సభలో చర్చ జరిగింది. తాను అన్ని సభలను చూశానని, కానీ ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదన్నారు. ఇలాంటి వాటిని క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అసభ్యకర భాషను వాడిన సభ్యుడి చేత కేసీఆర్ రాజీనామా చేయించాలని సీఎం డిమాండ్ చేశారు. వాయిదా అనంతరం శాసనసభ ప్రారంభమైన తరువాత స్పీకర్‌కు - మిగతా12లో

## తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర

- ఎస్ఐఆర్‌ను ఆయుధంగా చేసుకుని బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగిస్తున్నారన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ నోరెత్తడం లేదని వ్యాఖ్య
- సీపీఎం నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణసభలో సీఎం



## ప్రైవేటు రంగానికి ప్రోత్సాహం

- ఇస్రో ఒక్కటే అది చేయలేదు
- కచ్చితంగా ప్రైవేటు భాగస్వామ్యం అవసరం
- భారత అంతరిక్ష రంగాన్ని విస్తరించడంలో పరిశ్రమల పాత్ర పెరగాలి
- ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ కీలక వ్యాఖ్యలు


## ప్రభుత్వం 'అంకెల గారడీ'తో బిజీగా ఉంది

- ద్రవ్యోల్బణం పండుగల ఆనందాన్ని దెబ్బతీస్తోంది : కాంగ్రెస్
- మోదీ ప్రభుత్వం ప్రతి వారం ద్రవ్యోల్బణంతో ప్రజల జేబులు కొడుతోందని జైరాం రమేశ్ ఫైర్



# ఎస్ఐఆర్ గడువు పొడిగింపు

- నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురణ
- రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగింపునకు ఈసీ నిర్ణయం
- క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు అక్టోబర్ 7 వరకు పొడిగింపు
- నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురణ



హైదరాబాద్

రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ విజ్ఞప్తితో గడువు పొడిగించింది. దీంతో క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ కోసం అక్టోబర్ 7 వరకు అవకాశం ఉంటుంది. నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురిస్తారు. ప్రస్తుతం పరిస్థితుల్లో ఓటర్లు, అధికారులకు ఇదో పెద్ద ఉపసమనంగా భావించాలి. మొదటి నుంచి గందరగోళంగానే : తెలంగాణలో ఓటర్ల జాబితా - మిగతా12లో

సంపాదకీయం

# మళ్లీ మొదటికి నీటి పంచాయితీ

కృష్ణా జలాల్లో వాటాల విషయంలో కొట్లాడుకుంటున్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆరెస్ పార్టీల నేతలు.. అసలు విషయాన్ని పక్కన పెట్టి.. షాడో ఫైట్ చేస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నీటి వాటాలు ఉన్నా.. వాటిని వినియోగించుకునేందుకు తగిన ప్రాజెక్టులు ఏవని సాగునీటి నిపుణులు ప్రశ్నిస్తున్నారు. ముందుగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తే.. కేటాయింపుల మేరకైనా నీటిని నిల్వ చేసుకునే అవకాశం లభిస్తుందని సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య నీళ్ల పంచాయితీ ఇంకా తెగలేదు. కృష్ణా జలాలపై తమ వాటాలపై ఇంకా ఎటూ తేలలేదు. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాలను తాగునీటి అవసరాల కోసం రెండు రాష్ట్రాలకు పంపిణీ చేసేందుకు శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధ కృష్ణా బోర్డు ఆఫీసులో త్రిసభ్య కమిటీ భేటీ అయింది. కృష్ణా బోర్డు మెంబర్ సెక్రటరీ సతీష్ కాంబోజ్, తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ రమేశ్‌బాబు, ఏపీ జలవనరుల శాఖ ఈఎన్సీ నరసింహమూర్తి సమావేశం అయ్యారు. ఆగస్టు 25న జరిగిన సమావేశంలో చర్చలు కొలిక్కి రాకపోవడంతో బోర్డు సమావేశం వాయిదా పడిన సంగతి తెలిసిందే. తిరిగి శుక్రవారం మరోసారి బోర్డు సమావేశం జరిగినా.. ఎలా ఫలితం తేలకుండానే ముగిసింది. ఈ నెల చివరి వారంలో మరోసారి జరిగే కృష్ణా బోర్డు సమావేశానికి కేఆర్ఎంబీ ఛైర్మన్ బోర్డు అధ్యక్షత వహించనున్నారు. ఎల్‌నినో ప్రభావంతో.. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలోని నీటి నిల్వలను తాగునీటికే వినియోగించాలని మొదటిగా చర్చించారు. కృష్ణా బేసిన్‌లో ప్రజలకు ఎక్కువ భాగం తాగునీటిని సరఫరా చేయాలని, ముఖ్యంగా హైదరాబాద్‌తోపాటు పరిసర ప్రాంతాలకు 50% వాటా కింద నీటిని విడుదల చేయాలని తెలంగాణ కోరింది. వచ్చే ఏడాది ఆగస్టు వరకు 200 టీఎంసీలు కేటాయించాలని కోరింది. తమ అవసరాలకు 104 టీఎంసీల కేటాయించాలని ఏపీ.. కృష్ణా బోర్డును కోరింది. ఏపీ, తెలంగాణలకు 66:34 నిష్పత్తిని అమలు చేస్తూ తక్షణమే తమకు 97 టీఎంసీల నీళ్లు విడుదల చేయాలని ఏపీ కోరింది. అయితే ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉండడంతో 50 శాతం చొప్పున జలాలు కేటాయించాలని తెలంగాణ కోరింది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టు నుంచి నిబంధనలకు విరుద్ధంగా నీటిని తరలిస్తున్నారని తెలంగాణ ఆరోపించింది. దీనిపై ఏపీ స్పందిస్తూ న్యాయబద్ధంగా వచ్చిన నీటి నుంచే పోతిరెడ్డిపాడు, వెలిగొండ ద్వారా తీసుకుంటున్నట్లు పేర్కొంది. అవసరం లేకున్నా.. తెలంగాణ శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసి నీటిని దిగువకు వదులుతోందని పేర్కొంది. దానిని వెంటనే అడ్డుకోవాలని కోరింది. దీనికి తెలంగాణ స్పందిస్తూ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఏపీ తరలిస్తున్న నీటిని వెంటనే నియంత్రణ కోరింది. ఎల్‌నినో ప్రభావంతో ఇరు రాష్ట్రాలు ఉమ్మడి జలాశయాల నుంచి నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని బోర్డు మెంబర్ సెక్రటరీ సతీష్ కాంబోజ్ సూచించారు. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడుకు నీటి విడుదలను ఏపీ నియంత్రించాలి. విద్యుదుత్పత్తికి నీటిని విడుదల చేయడాన్ని తెలంగాణ ఆపాలని కోరారని మినిట్స్‌లో తెలియజేశారు. పులిచింత, కేడీఎస్, తుంగభద్రతో సహా అనేక ప్రాజెక్టుల్లో, పెన్నా బేసిన్‌లో 80 టీఎంసీలు ఉన్నాయని తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు తెలిపారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఉమ్మడి జలాశయాల్లో నీటి లభ్యత గణనీయంగా తగ్గిందని, ప్రస్తుతం ఉన్న నిల్వలను కేవలం తాగునీటి అవసరాలకే కేటాయించాలని తెలంగాణ వాదించింది. హైదరాబాద్ మహానగరంతో పాటు పరిసర ప్రాంతాల తాగునీటి అవసరాలను పరిగణనలోకి తీసుకుని, ఉమ్మడి జలాశయాల నుంచి 200 టీఎంసీల నీటిని కేటాయించాలని కోరింది. అలాగే పాత విధానం కాకుండా రెండు రాష్ట్రాలకు 50:50 నిష్పత్తిలో సమానంగా నీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ఈఎన్సీ రమేశ్‌బాబు ప్రతిపాదించారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఏపీ నిబంధనలకు విరుద్ధంగా నీటిని తరలిస్తోందని, ఇటీవల ప్రారంభించిన వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కూడా అనుమతుల్లేకుండా జలాలను తోడేస్తోందని తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.తెలంగాణ డిమాండ్‌ను ఏపీ తీవ్రంగా తిరస్కరించింది. ప్రస్తుతానికి తక్షణ అవసరాల కోసం 97 టీఎంసీలను విడుదల చేయాలని కోరారు. తమ వాటా పరిధిలోనే పోతిరెడ్డిపాడు, వెలిగొండ ద్వారా నీటిని వాడుకుంటున్నామని స్పష్టం చేస్తూ.. తెలంగాణ డిమాండ్ చేసిన 200 టీఎంసీల కేటాయింపు సహేతుకం కాదన్నారు. పైగా తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి పేరుతో శ్రీశైలం నుంచి అనవసరంగా దిగువకు నీటిని విడుదల చేస్తోందని, దీనిని తక్షణమే నిలువరించాలని ఏపీ ఫిర్యాదు చేసింది.పోతిరెడ్డిపాడు 19 టీఎంసీలు, చెన్నై తాగునీటి కోసం 15 టీఎంసీలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది అక్టోబరు వరకు 22 టీఎంసీలు తీసుకుంటామని ఏపీ చెప్పిందన్నారు. ఇప్పటికే 20 టీఎంసీలు వాడుకున్నారన్నారు. వెలిగొండ నుంచి కూడా వాడుకుంటూ.. ఇంకా పాత నిష్పత్తిలో నీటి కేటాయింపు కావాలని కోరడం సరికాదన్నారు. వచ్చే ఏడాది ఆగస్టు వరకు ఏపీకి 104 టీఎంసీలు కావాలని కోరామని ఏపీ ఈఎన్సీ నరహింమూర్తి తెలిపారు. తెలంగాణ 200 టీఎంసీలు కావాలనడం సరికాదన్నారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు కోసం కర్ణాటక ప్రభుత్వం భూసేకరణ పనులు వేగవంతం చేసున్నా.. తెలంగాణ ప్రభు త్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో లేని నీటి వివాదాలు ఇప్పుడే ఎందుకు వస్తున్నాయని, ఆయన హయాంలో ఏపీ నాయకులు ఎందుకు ఇంత ధైర్యం చేయలేదని ప్రశ్నించారు. వరదలు లేని సమయంలో వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించడంలో ఆంతర్యమేందని నిలదీశారు. కాళేశ్వరం బరాజ్‌లు సురక్షితమేనని ఎన్‌డీఎస్‌ఏ, సీడబ్ల్యూపీఆర్ఎస్ సంస్థలు స్పష్టత ఇచ్చిన తర్వాతైనా కన్నెపల్లి పంపులను వెంటనే ఆన్‌చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలమూరు పంపులనూ ఆన్ చేయాలని కోరారు.సీఎం రేవంత్‌రెడ్డికి కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఎద్దేవా చేశారు. జూరాల ప్రాజెక్టు సామర్థ్యం కేవలం 6.5 టీఎంసీలే కావడం వల్ల భీమా, నెట్టెంపాడు, ఆర్డీఎస్ కింద లక్షలాది ఎకరాల పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలోనే వలసల జిల్లా పాలమూరు రూపురేఖలు మారాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ వచ్చాక పాలమూరు బిడ్డలు మళ్లీ వలసబాట పట్టే దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# మూడో దశకూ మారని 'సర్'



ఎవరెన్ని అభ్యంతరాలు చెప్పినా... మీడియా సాక్షిగా ఎలాంటి అవకతవకలు బయట పడుతున్నా 'స్వచ్ఛమైన' ఓటర్ల జాబితా రూపకల్పన పేరిట ఎన్నికల సంఘం(ఈసీ) చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ప్రక్రియలో మూడో దశ పూర్తయింది. ఈసారి 16 రాష్ట్రాలూ, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 36.73 కోట్లమంది ఓటర్ల జాబితా లను జల్లెడబట్టి 6 కోట్లమందిని తొలగించినట్టు ఈసీ ప్రకటించింది. ఈ ప్రక్రియకు తొలి దశలో వచ్చినంత వ్యతిరేకత మలి దశలో లేదు. న్యాయస్థానాలు ఏవో కొన్ని ఆదేశాలీయటం మినహా ప్రక్రియను ఆపింది లేదు. మొదటి రెండు దశలతో పోలిస్తే మూడో దశ పెద్దగా అభ్యంతరాలు లేకుండానే పూర్తయినట్టు లెక్క. మొత్తంగా ఈ మూడు దశల్లోనూ 13 కోట్లమంది గల్లంతయ్యారు. దానర్థం వీరంతా అసలే లేకుండా పోయారని కాదు. జాబితాలో లేనివారు అభ్యంతరాలు చెబితే... ఈసీ అడిగిన పత్రాలు సమర్పించు కుంటే మళ్లీ చోటు దక్కించుకునే చాన్స్ ఉండొచ్చు. కానీ ఆ పత్రాల కోసం దూర ప్రాంతాల్లో ఉండే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే ఓపిక ఉండాలి.

అందుకు కావలసిన తీరిక, సహనం ఉండాలి. ఖర్చు పెట్టగలిగే స్థోమత ఉండాలి. వారం, పదిరోజులు పనికి వెళ్లకున్నా కుటుంబం గడుస్తుందన్న భరోసా ఉండాలి. ఇంత చేసినా వచ్చే ఎన్నికల్లో ఓటేసే యోగం దక్కుతుందని అనుకుంటే అమాయకత్వమే. బెంగాల్‌లో ఒక అక్షరం ఇటూ అటూ అయినా జాబితాల్లో చోటుదక్కని వారు లక్షల్లో ఉన్నారు. 'తార్కిక వ్యత్యాసాల' పేరిట జాబితాల నుంచి వీరందరినీ వెళ్లగొట్టగా, 38 లక్షలమంది 19 ట్రిబ్యునళ్ల ముందు అప్పీల్ చేసుకున్నారు. ఇందులో కేవలం 82,000 మందికి ఊరట దొరికింది. పరిష్కరించిన అప్పీళ్లలో 90 శాతం మందికి తిరిగి చోటు దక్కింది. కానీ ఏం ప్రయోజనం... రాబోయే ఎన్నికల్లో తప్ప వీరు ఓటేయలేరు. వేలాది కోట్ల రూపాయలు బ్యాంకుల్లో అప్పు తీసుకుని ఎగ్గొట్టే వారిపై దయ చూపి 'హెయిర్ కట్' పేరిట మాఫీ చేస్తారు. ఓటర్ల జాబితాలకు ఈసీ చేసే ఈ 'హెయిర్ కట్' నిరుపేదలతో నిర్దయగా వ్యవహరిస్తుంది. వారిని కష్టాలపాలు చేస్తుంది.

బిహార్‌లో 'సర్'పై విచారణ సందర్భంగా 'విపక్షాలు హడావుడి చేస్తున్నాయి... మరి స్వల్ప సంఖ్యలో మాత్రమే అభ్యంతరాలు ఎందుకొస్తున్నా'యని ధర్మాసనం ప్రశ్నించింది. సహేతుకమైన సందేహమే. కారణాలనేకం. తమ ఓటరు కార్డు కేవలం ఎన్నికల సమయంలోనే అక్కరకొస్తుందని అనేకులు అనుకుంటారు. పోలింగ్ రోజున వెళ్లినప్పుడు మాత్రమే ఓటు గల్లంతయిందని తెలుస్తుంది. ఇదంతా మన పాలకుల నిర్వాకం. అవిద్య రాజ్యమేలేచోట ఏ ప్రచారమూ జనానికి పూర్తిగా చేరదు. 'నిజాయితీగల' ఓటర్లమేనని నిరూపించుకునే భారం ప్రజలకు వదిలితే ఎక్కడైనా జరిగేది ఇదే! చిన్న చిన్న లోపాలు మినహా అంతా సవ్యంగా చేశామని ఈసీ స్వోత్కర్షలకు పోతోంది. కానీ క్షేత్రస్థాయిలో జరుగుతున్నది వేరు. ఇందుకు ఒక ఆంగ్ల దినపత్రికలో జార్ఖండ్ గురించి వచ్చిన కథనమే తార్కాణం. అక్కడ గొడ్డా జిల్లాలో కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా జాబితా ప్రకటించాక ఫలానా వారి పేర్లు తొలగించాలంటూ బీజేపీ ఏజెంట్లు ఫామ్--7 పత్రాలు సమర్పించినట్టు ఆ పత్రిక వెల్లడించింది.

ఒక కేంద్రంలో ఇలాంటివి 25 దాఖలయ్యాయి. వారిలో ఒకే ఒక్కరు మూణ్ణెల్లక్రితం మరోచోట కూలీ పని కోసం వెళ్లారు. మరోచోట ఒక బీజేపీ ఎమ్మెల్యే 75 ఫామ్‌లు సమర్పించారు. చిత్రమేమంటే... అవన్నీ మైనారిటీల ఓట్లు. వాటిలో అత్యధికం 2003 జాబితాతో మ్యాపింగ్ అయ్యాయి. ఇక వేరే జిల్లాల్లో ఏం జరిగిందో... అసలు 'కొత్తగా చేరుతున్న' వారెవరో తెలియదు. ఓటు లేకపోవటం మరణంతో సమానమని అనేకులు నమ్ముతారు. బీఎల్‌ఓ వెళ్లినప్పుడు ఇంట్లో లేనంత మాత్రాన ఓటరే ఉనికిలో లేడన్న నిర్ణయానికి రావటం క్రూరం. ఎందుకంటే ఈసారి ఓటు పోవటమంటే సంక్షేమ పథకాలు ఆగిపోవటం,ముందూ మునుపూ పౌరసత్వం కూడా మాయం కావటం. కొన్ని ప్రభుత్వాలు సంక్షేమా నికి ఓటర్ల జాబితా గీటురాయి కాబోదని హామీ ఇస్తున్నాయి గానీ... అది దయాధర్మ బిక్షంగా మారటం సాధారణ పౌరుణ్ణి అవమానించటం. రేపన్న రోజున అలాంటి వారందరికీ పథకాలు ఆపేయాల్సిందేనంటూ ఆదేశాలు జారీ కాబోవని చెప్పలేం. ఆ మాటెలా వున్నా ఓటరును పోలింగ్ కేంద్రం వైపు రాకుండా ఇంత చక్కని మార్గం 'కనిపెట్టిన' ఈసీని అభినందించి తీరాలి!

# వాతావరణ మార్పుతో జీవన విధ్వంసం

వాతావరణ మార్పులు, ప్రతికూల ప్రభావాలు ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రాణాంతకంగా కరిగిపోతున్న హిమాలయ హిమానీనదాల నుంచి కేరళలోని పశ్చిమ కనుమల్లో కొండచరియలు విరిగిపడుతున్న ఘటనల వరకు చూస్తూనే ఉన్నాం. మరోవైపు ప్రజలు వినియోగిస్తున్న వివిధ పరికరాల ద్వారా వాతావరణంలో కర్బన ఉద్గారాలు పెరిగిపోతున్నాయి. దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా సామాన్య కుటుంబాలతో పోల్చితే, సంపన్న కుటుంబాలే కర్బన ఉద్గారాలను ఏడు రెట్లు ఎక్కువ విడుదల చేస్తున్నాయని అధ్యయనాలు చెప్తున్నాయి. ఫలితంగా సమాజంలోని అందరి జీవితాలను దెబ్బతీస్తున్నాయి. అధికంగా కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్న సంపన్న కుటుంబాలు తమ జీవనశైలిని మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయా? అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తుతున్నది.పర్యావరణ ఉత్పత్తులు వాడండి భూమి నుంచి బయటకు వెళ్లాల్సిన వేడికి ఆటంకం ఏర్పడటం ద్వారా భూమి ఉపరితల సగటు ఉష్ణోగ్రత పెరుగడాన్ని భూతాపం (గ్లోబల్ వార్మింగ్) అంటారు. బొగ్గు మండించడం ద్వారా ఉత్పత్తయ్యే కర్బన ఉద్గారాలు, అడవుల నరికివేతతో ఏర్పడే గ్రీన్‌హౌస్ వాయువులు భూమి నుంచి బయటకు వెళ్లాల్సిన వేడికి ఆటంకం కలిగిస్తుంటాయి. ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ మార్పుపై ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ (ఐపీసీసీ) శాస్త్రవేత్తలు, నిపుణుల అధ్యయనంలో కీలక విషయాలను గుర్తించారు. వందేండ్లలో భూమి ఉపరితల సగటు ఉష్ణోగ్రత 1.1 సెల్సియస్ పెరిగిందని నిర్ధారించారు. ఇందులో 1.07 సెల్సియస్ ఉష్ణోగ్రత పెరుగుదలకు మనుషుల కార్యకలాపాలే కారణమని అంచనావేశారు.వాతావరణ నివేదికలు చూడండి ముఖ్యంగా 1970 తర్వాత ఉష్ణోగ్రతల పెరుగుదల రేటు మరింత వేగవంతమైందని గుర్తించారు. వాతావరణ మార్పుతో సముద్ర మట్టంతోపాటు సముద్ర ఉపరితల, పెద్ద సరస్సుల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. భారీ వర్షపాతం కారణంగా వరదలు సంభవిస్తున్నాయి. కరువు పరిస్థితులు తీవ్రమై పంటలు ఎండిపోతున్నాయి. పర్యావరణ వ్యవస్థల్లో ప్రతికూల మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల హిమాలయాల్లో హిమానీనదాల క్షీణత తీవ్రం కావడమే ఇందుకు నిదర్శనం. భూతాపంతో పెనుతుఫాన్‌లు అంతకంతకూ ఎక్కువగా, అధిక తీవ్రతతో సంభవిస్తుంటాయి. వేడి గాలులు తరచుగా, ఎక్కువ తీవ్రతతో వీచడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మానవ ఆరోగ్యం మీద ప్రభావం చూపుతున్నాయి. వాతావరణ మార్పుల వల్ల సున్నితమైన హిమాలయ పర్యావరణ వ్యవస్థ వేగంగా అస్థిరమవుతున్నది. హిమానీనదాల క్షీణతతో కోట్లాది మంది జీవనోపాధికి, నీటి భద్రతకు ముప్పు సంభవించే ప్రమాదం పొంచి ఉన్నది. హిమాలయాల్లో ఉద్భవించే ప్రధానమైన సింధు, గంగా, బ్రహ్మపుత్ర నదుల ప్రవాహంలో తీవ్ర హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి.

నదీ ప్రవాహాల్లోని అస్థిరతల వల్ల వ్యవసాయం, తాగునీటి సరఫరాపై ప్రతికూల ప్రభావం పడుతున్నది. పర్వతాలు, మైదాన ప్రాంతాల్లో నివసించే ప్రజలు నిరాశ్రయులయ్యే ప్రమాదంలోకి నెడుతున్నది. ఈ నేపథ్యంలోనే నదులను అనుసంధానం చేసే కార్యక్రమాలను కూడా చాలా జాగ్రత్తగా పరిశీలించాల్సి ఉన్నది.

గ్లోబల్‌క్లైమేట్ రిస్క్ ఇండెక్స్-2021 ప్రకారం వాతావరణ మార్పుల వల్ల అత్యధికంగా ప్రభావితమవుతున్న ప్రపంచంలోని టాప్ 10 దేశాల్లో భారత్ కూడా ఒకటి. మరోవైపు లండన్‌కు చెందిన అంతర్జాతీయ థింక్ ట్యాంక్ ఓవర్సీస్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ 2021 జూన్‌లో 'ది కాస్ట్స్ ఆఫ్‌క్లైమేట్ చేంజ్ ఇన్ ఇండియా' పేరుతో విడుదల చేసిన నివేదిక కూడా సంచలన అంశాలను బయటపెట్టింది. వాతావరణ మార్పుల కారణంగా 2100 నాటికి భారత్ ఏటా జీడీపీలో 3 నుంచి 10 శాతం వరకు కోల్పోయే ప్రమాదం ఉన్నదని స్పష్టంచేసింది. 2040 నాటికి పేదరిక రేటు 3.5 శాతం పెరుగవచ్చని పేర్కొన్నది. వాతావరణ మార్పుల కారణంగా సంభవించే ప్రమాదాలతో ఖర్చులు, సమాజంలో అసమానతలు, పేదరికం కూడా పెరుగుతాయని ఈ నివేదిక వివరించింది. జీవనశైలిలో వస్తున్న మార్పుల కారణంగా భారత్‌లో ఏటా గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు నిరంతరం పెరుగుతున్నాయి. సమస్యను భిన్న కోణాల్లో పరిశీలించడానికి కార్బన్ ఫుట్‌ప్రింట్ విధానం ఒక మార్గంగా పనికొస్తుంది. కార్బన్ ఫుట్‌ప్రింట్ అంటే ఒక వ్యక్తి, సమాజం, కార్యక్రమం, సంస్థ, సేవ లేదా ఉత్పత్తి కారణంగా వెలువడే మొత్తం గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు. ఇందులో కార్బన్ డయాక్సైడ్, మీథేన్ కూడా ఉన్నాయి. ఇక కార్బన్ డయాక్సైడ్‌ను అత్యధికంగా విడుదల చేసే పది దేశాలు ఇవి. చైనా (9.3 జిగా టన్నులు-జీటీ), అమెరికా (4.8), భారత్ (2.2), రష్యా (1.5), జపాన్ (1.1), జర్మనీ (0.7), దక్షిణ కొరియా (0.6), ఇరాన్ (0.6), కెనడా (0.5). అయితే, తలసరి ఉద్గారాలను పరిశీలిస్తే భారత్ ప్రపంచ సగటు కంటే చాలా దిగువన ఉన్నది.

ప్రపంచవ్యాప్తంగా వెలువడే మొత్తం ఉద్గారాల్లో భారత్ వాటా 7.1 శాతం కాగా, భారత్‌లో తలసరి ఉద్గారాలు సుమారు 2.47 టన్నులుగా ఉన్నది. ఇది ప్రపంచ తలసరి సగటు 6.45తో పోలిస్తే చాలా తక్కువ. ఇక్కడ కూడా అభివృద్ధి చెందిన దేశాలకు, భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు మధ్య చాలా వ్యత్యాసం ఉన్నది. రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యుమానిటీ అండ్ నేచర్ ఇటీవల నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, భారత్‌లో అధికంగా ఖర్చు చేసే సంపన్న కుటుంబాలు, దిగువ స్థాయి కుటుంబాల కంటే దాదాపు ఏడు రెట్లు ఎక్కువగా కార్బన్ ఉద్గారాలను విడుదల చేస్తున్నాయి. దేశంలోని వివిధ సామాజిక-ఆర్థిక వర్గాల్లో అత్యధిక ఉద్గారాలకు కారణమవుతున్న వ్యయాల్లో ఆహారం, విద్యుత్తు రెండు ప్రధాన రంగాలని అధ్యయనం గుర్తించింది. వాతావరణ మార్పులకు తక్కువ కారణం అయినప్పటికీ సామాన్యులు ఎక్కువగా నష్టపోతున్నారు. అందువల్ల, ప్రస్తుత ప్రపంచంలో భూతాపాన్ని ఎదుర్కొనేందుకు సుస్థిరమైన పరిష్కారాలు అత్యంత కీలకం. వాతావరణ మార్పులతో ప్రతికూల పరిస్థితులు ఏర్పడకుండా రెండు విధానాలను అనుసరించాల్సిన అవసరమున్నది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను, వాతావరణ మార్పుల పరిణామాల వల్ల ఎదురయ్యే ప్రమాదాలను తగ్గించడం ద్వారా సమస్యను అధిగమించవచ్చు. సమస్య పరిష్కారానికి తగిన విధానాలను ప్రజలు నిత్య జీవితంలో ఆచరణలో పెట్టినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి. అలాగే సమాజంలో ఆధునిక సాంకేతికత, సేవ లు, ఆర్థిక వృద్ధి, అభివృద్ధి ఒకవై పు ఉండగా, మరోవైపు పేదరికం, పోషకాహార లోపం, ఆరో గ్య సమస్యలు, సామాజిక వెలివేత, వనరుల క్షీణత సమస్యలు పీడిస్తున్నాయి. ఇది సమాజంలోని తీవ్రమై న వైరుధ్యానికి నిదర్శనం. కాబట్టి పరిష్కార మా ర్గాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, భాగస్వాములను చేసే విషయంలో ప్రభుత్వాలు, పార్టీలు ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోవాలి.

## పీఎం రేసులోకి కొత్త పేర్లు

భారత జాతీయ రాజకీయం ఎప్పుడు ఏ మలుపు తిరుగుతుందో ఊహించడం కష్టం. 2029 సార్వత్రిక ఎన్నికలకు సమయం ఉన్నప్పటికీ, ప్రధానమంత్రి రేసు చుట్టూ ఇప్పుడే ఆసక్తికరమైన చర్చ మొదలైంది. కాంగ్రెస్ పార్టీకి జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ స్పష్టమైన ప్రధాని ముఖచిత్రం అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే, కాంగ్రెస్‌కు ఏకపక్షంగా సొంత బలం దక్కక, ప్రాంతీయ మిత్రపక్షాల మద్దతుతోనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి వస్తే మాత్రం ప్రధానమంత్రి అభ్యర్థిత్వం అతిపెద్ద చిక్కుముడిగా మారుతుంది. గత చరిత్రను గమనిస్తే, సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి బలమైన ప్రాంతీయ పార్టీలు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ఏకగ్రీవంగా అంగీకరించడంలో ఎప్పుడూ సంకోచిస్తూనే ఉన్నాయి.ఇలాంటి పరిస్థితుల్లోనే మిత్రపక్షాలకు అందరికీ ఆమోదయోగ్యమైన ఒక సర్వసమ్మత నాయకుడి అన్వేషణ ప్రారంభమవుతుంది. భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1996లో హెచ్.డి. దేవేగౌడ, ఐ.కె. గుజ్రాల్ వంటి నాయకులు అనూహ్యంగా ప్రధాని పీఠాన్ని అధిరోహించిన సందర్భాలు ఉన్నాయి. సరిగ్గా ఈ సమీకరణాల్లోనే, తమిళనాడు ముఖ్యమంత్రి , తమిళగ వెట్రి కజగం అధినేత జోసెఫ్ విజయ్ పేరు జాతీయ స్థాయిలో చర్చకు వస్తోంది. సంకీర్ణ రాజకీయాల్లో విపక్ష ప్రాంతీయ పార్టీలు తమ కంటే బలమైన జాతీయ నేతను ప్రధానిగా అంగీకరించడానికి ఇష్టపడవు. అక్కడ వివాదరహితుడు, అందరికీ సర్దుబాటు అయ్యే కొత్త ముఖానికే ఎక్కువ అవకాశాలు ఉంటాయి. ఇటీవల వెలువడిన సర్వేలో ప్రధాని రేసులో నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ తదుపరి స్థానంలో అనూహ్యంగా విజయ్ మూడో స్థానంలో నిలిచారు. ఇది టీవీకే శ్రేణుల్లోనే కాకుండా జాతీయంగా చర్చనీయాంశమైంది. తమిళనాడులోని టీవీకే మంత్రులు, సీనియర్ నేతలు విజయ్ కేవలం తమిళనాడుకే పరిమితం కాదని, ఉత్తరాది ప్రజలు కూడా ఆయన వైపే చూస్తున్నారని వ్యాఖ్యానించడం కాంగ్రెస్-టీవీకే కూటమిలో విబేధాలకు దారితీసింది. విజయ్‌కి ఏ జాతీయ పార్టీతోనూ దీర్ఘకాల శత్రుత్వం లేదు. దక్షిణాదికి చెందిన ప్రజాదరణ పొందిన నాయకుడు కావడం, సిద్ధాంతపరమైన తీవ్రమైన మరకలు లేకపోవడం వల్ల ప్రాంతీయ పార్టీల అధినేతలకు రాహుల్ కంటే విజయ్‌ను ప్రధాని అభ్యర్థిగా మద్దతు ఇవ్వడం సులువుగా మారవచ్చు.విజయ్‌ని ప్రధాని అభ్యర్థిగా ప్రొజెక్ట్ చేయడంపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందిస్తోంది. తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాణికం ఠాగూర్ దీనిని టీవీకే నేతల ఫ్యాన్ క్లబ్ మానసిక స్థితి గా అభివర్ణించడమే కాక, 2029లో రాహుల్‌ను ప్రధానిగా అంగీకరించకపోతే తమిళనాడు కేబినెట్ నుంచి కాంగ్రెస్ మంత్రులు తప్పుకుంటారని హెచ్చరించే స్థాయికి విభేదాలు వెళ్లాయి.

# విద్యార్థుల ఫీజు బకాయిలపై బీజేపీ పోరాటం నేరమా

- హౌస్ అరెస్టును తీవ్రంగా ఖండించిన
- బీజేపీ టేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్

చిట్యాల సెప్టెంబర్ 07 (మీవార్త )

రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజుల బకాయి బీజేపీ లడాయి కార్యక్రమంలో భాగంగా ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేపట్టేందుకు సిద్ధమైన బీజేపీ నాయకులను పోలీసులు.అడ్డుకోవడం,ధర్నాకు అనుమతి



నిరాకరించడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని పార్టీ నాయకులు పేర్కొన్నారు.అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బీజేపీ టేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్ ను పోలీసులు ముందస్తు చర్యల పేరుతో హౌస్ అరెస్ట్ చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండించింది. ప్రజాసమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, సమస్యలపై ప్రశ్నిస్తున్న నాయకులను నిర్బంధించడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి,వారి విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ పోరాటం ఆగదు. ఫీజు బకాయిలు పూర్తిగా విడుదల చేసే వరకు బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని నాయకులు స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన వారు సుబ్బక్క పల్లె సర్పంచ్ బొడ్డు రాజేందర్ సోమనపల్లి బూతు అధ్యక్షుడు మంద వెంకటేష్ బిజెపి నాయకుడు నూనెటి అరుణ్ కుమార్ తదితరులు బిజెపి కార్యకర్తలు అరెస్ట్ అయ్యారు

# కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

చిట్యాల, సెప్టెంబర్ 07 :(మీవార్త)

అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం, కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు చిట్యాలలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా గొర్రె సాగర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు డ్రామాలకు పాల్పడుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులను అసెంబ్లీకి రాకుండా అడ్డుకున్నంత మాత్రాన తమ పోరాటం ఆగదని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనను ఎండగడతామని అన్నారు.

మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గంగా ఉందని ఆయన ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్తున్న సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించదగినదని పేర్కొన్నారు.
ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిలో ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.





అసమర్థ పాలనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ శ్రేణులు నిరసన

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పొద్దున లేస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజాపాలన పేరుతో దగా పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో ఆ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గొర్రె సాగర్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దామెర రాజు, మాజీ సర్పంచి పుట్టపాక మహేందర్, నాయకులు చిలుముల రమణాచారి, మద్రి నరేష్, వేముల హరీష్, వేముల శ్రీను, పుట్టపాక మహేందర్, ఏ లగొండ తిరుపతి, అన్నం సంతోష్, వైనాల శ్రీనివాస్, పాసిగంటి రవీందర్, ఎలామాద్రి సుమన్, ఎలాగోండా కోటేశ్వరరావు, మహేందర్, నరేష్, రాజు. పర్లపెల్లి భద్రయ్య, బుట్టి ఉపేందర్, సాదా లక్ష్మణ్, కట్కూరి రాజేందర్, కానుగుల కొమురయ్య,ఎం అలీ పాషా, నల్ల అశోక్, పోషాల అరవింద్, మేదరి సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

# ఆరు గ్యారంటీలు అమలు చేయాలని ఎంపీడీవోకు వినతి

చిట్యాల సెప్టెంబర్ 07 (మీవార్త)

కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 హామీలను ప్రజలకు అమలు చేయలేదని వెంటనే ప్రజలు అమలు చేయాలని నల్ల బ్యాడ్జీలతో సోమవారం రోజున మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ యాదవ్ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణుల తో కలిసి ప్రజావాణిలో చిట్యాల ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు

ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని వారి మండిపడ్డారు వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలోని ఆందోళన కార్యక్రమాలు నిరంతరం చేపడుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దామెర రాజు, మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, నాయకులు చిలుమూల రమణ చారి, మద్రి నరేష్, వేముల హరీష్, వేముల శీను, పుట్టపాక మహేందర్, ఏలగొండ తిరుపతి, అన్నం సంతోష్, వైనాల శ్రీనివాస్, పాసిగంటి రవీందర్, సుమన్ ఎలగుండ కోటేశ్వరరావు, మహేందర్, నరేష్, రాజు, పర్లపల్లి భద్రయ్య, బుట్టి ఉపేందర్, సాదా లక్ష్మణ్, కట్కూరి రాజేందర్, కొమురయ్య, అలీ పాషా, నల్ల అశోక్, గోశాల అరవింద్ .మేదరి సూర్యప్రకాష్. తదితరులు పాల్గొన్నారు



ఆరోగ్యారంటీలు అమలు చేయాలని టిఆర్ఎస్ నాయకులు ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతి

# ప్రజాపాలన పేరుతో రాక్షస పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- ఉప్పల్ బీఆర్ఎస్ నాయకులు

**ఉప్పల్, సెప్టెంబర్ 7 ( మన మీ వార్త):** ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఉప్పల్ సర్కిల్ బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలను అమలు చేయలేదని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచనలతో ఉప్పల్, చిల్కానగర్, రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు సోమవారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆనంద్‌కు ప్రజావాణిలో నిరసన పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, పిల్లి నాగరాజ్, జితేందర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో వివిధ వర్గాలకు అందిన సంక్షేమ ప్రయోజనాలు ప్రస్తుతం నిలిచిపోయాయని ఆరోపించారు.
రైతు బీమా, రైతు భరోసా అమలులో ప్రభుత్వం విఫలమైందని, విద్యార్థులకు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ నెరవేరలేదని వారు అన్నారు. మహిళలకు నిరుద్యోగ భృతి రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కల్యాణలక్ష్మి--షాదీ





ముబారక్‌తో పాటు తులం బంగారం, పెన్షన్ల పెంపు, వికలాంగుల పెన్షన్ పెంపు వంటి హామీలు అమలు కాలేదని విమర్శించారు.హైడ్రా పేరుతో హైదరాబాద్‌లో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, 22ఏ జాబితా పేరుతో ప్రజలు కష్టపడి సంపాదించి నిర్మించుకున్న ఇళ్లు, స్థలాల విషయంలో ఆందోళన నెలకొందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. 100 రోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పి 1,000 రోజులు పూర్తయినా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు.ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టుకు నిరసనగా ఉప్పల్ చౌరస్తాలో నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్, చిల్కానగర్, రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు

- చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్



ట్రాక్టర్ ఇసుక లోడింగ్ నిర్ణయించిన ధర కంటే ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పోచంపల్లి సతీష్ అన్నారు సోమవారం రోజున చిట్యాల మండలం మానేరు వాగులోకి చిట్యాల ఎస్ఐ సతీష్ వెళ్లి ఇసుక లోడింగ్ పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడారు. ఇసుక లోడింగ్, కూలీ రేట్లు తదితర అంశాలపై కూలీలకు పలు స్పష్టమైన సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు.
- ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ:
- కూలీ రేటు పరిమితి: ట్రాక్టర్ ఇసుక లోడ్ చేయడానికి రూ. 800 కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువ తీసుకోరాదని కూలీలకు స్పష్టం చేశారు. నిర్ణయించిన ధర కంటే అధికంగా వసూలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు.
- అక్రమ వసూళ్లపై హెచ్చరిక: కొంతమంది గ్రామ పంచాయతీ చీటీల పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
- సమయపాలన నిబంధన: ఇసుక లోడింగ్ పనులను ఉదయం 6:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే నిర్వహించాలని, నిర్ణీత సమయ వేళలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.
- నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై సతీష్ తేల్చిచెప్పారు.

## స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పై చర్యలు తీసుకోవాలి... వొడితల ప్రణవ్..

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 07



అసెంబ్లీ సాక్షిగా ఉన్నత పదవిలో ఉన్న స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలకు బిఆర్ఎస్ పార్టీ క్షమాపణ చెప్పి వెంటనే మధుపై చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.సోమవారం ఆయన కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.ఒక దళిత స్పీకర్ పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని,ఆనాడు దళిత ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు అదే దళిత జాతికి చెందిన బిడ్డ స్పీకర్ అవడం పట్ల జీర్ణించుకోలేకపోతున్నారనీ మండిపడ్డారు.ప్రజాస్వామ్యానికి ఇదొక చీకటి దినమని,ప్రజల సమస్యలపై చర్చించాల్సిన వారు సభ వెలుపల ఇలా దుర్భాషలాడడం,పదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేసి,ప్రజల సమస్యలు పరిష్కరించకుండా,ప్రతిపక్షంలో కూడా అదే రీతిన వ్యవహరించడం బిఆర్ఎస్ పార్టీకే చెందిందని అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలపై ఉపేక్షించేదిలేదని మధుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు గర్హనీయం...

- మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత...

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 07



తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని హుజూరాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక దళితుడు అత్యున్నత రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉండటాన్ని జీర్ణించుకోలేకే బీఆర్ఎస్ పార్టీ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శాసనమండలి సభ్యుడు తాతా మధు స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సభాపతి స్థానాన్ని కించపరచడమే కాకుండా, స్పీకర్ తల్లిపై చేసిన వ్యాఖ్యలు యావత్ మహిళా లోకానికే తీరని అవమానమని మండిపడ్డారు. తాతా మధు తక్షణమే తెలంగాణలోని దళిత సమాజానికి, మహిళా లోకానికి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ విలువలనే కాలరాస్తూ మాట్లాడిన ఎమ్మెల్సీ తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీనియర్ నాయకుల పిలుపుమేరకు ఆయన సభ్యత్వాన్ని రద్దు చేసేంత వరకు, క్షమాపణ చెప్పేంత వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని పుష్పలత హెచ్చరించారు.

## లక్ష్మణ్ చందా ప్రజావాణిలో బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 07(మీ వార్త న్యూస్)



లక్ష్మణ్ చందా మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలు ఇప్పటివరకు అమలు కాలేదని నిరసిస్తూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. మహిళలకు రూ.2500, తులం బంగారం, స్కూటీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రూ.4 వేల పింఛన్, రూ.12 వేల ఆటో కార్మికుల సాయం సహా అన్ని హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి మరియు కార్యకర్తలు పార్పల్లి మాజీ సర్పంచ్ రాజు, పీచరా మాజీ సర్పంచ్ భూమేష్, జహిర్, మహేష్, ఎర్రపోతన్న, పందరి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉప్పల్ భరత్ నగర్ శ్రీ భవాని శంకర దేవాలయంలో శిఖర ప్రతిష్టా మహోత్సవాల్లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు





**ఉప్పల్, సెప్టెంబర్ 7 ( మన మీ వార్త):**
భరత్ నగర్, ఉప్పల్ లోని శ్రీ భవాని శంకర దేవాలయంలో ధ్వజస్తంభం, నవగ్రహాలు, ఆంజనేయ స్వామి, బ్రహ్మంభిక నందీశ్వర శిఖర ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ మహోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారిని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి , ఉప్పల్ మాజీ కార్పొరేటర్ శ రజిత పరమేశ్వర్ రెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు రజితపరమేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి లను శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ శర్మ,(కన్నయ్య పంతులు) దేవాలయ కమిటీ సభ్యులు భరత్ నగర్ కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

## నేడు ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రారంభం

**– మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి**

**చిట్యాల సెప్టెంబర్07 (మీవార్త)**



మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు నేడు జడ్పీహెచ్ఎస్ చిట్యాల ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్నామని చిట్యాల మండల స్థాయి ఎస్ జి ఎఫ్ చైర్మన్ మండల విద్యాధికారి కొడెపాక రఘుపతి తెలిపారు ఈ మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఫిజికల్ డైరెక్టర్ సూధం సాంబమూర్తి వ్యవహరిస్తారని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రటరీ మాట్లాడుతూ అండర్ 14 అండర్ 17 విభాగాల లో బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల లో ఎంపికలు ఉంటాయని మాట్లాడడం జరిగింది క్రీడా పోటీలలో ప్రభుత్వ ప్రైవేటు కేజీబీవీ మోడల్ సోషల్ వెల్ఫేర్ మేనేజ్మెంట్లలో చదువుతున్న విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొనవచ్చని ఎస్ జి ఎఫ్ క్రీడల నిర్వహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండలంలో విధులు నిర్వహిస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు టి స్వరూప రాణి బండి ప్రసాద్ నూకల లింగయ్య గాజర్ల శ్రీనివాస్ ఉమా అశోక్ వెన్నెల శారద నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ వాయు దినోత్సవంలో పాల్గొన్న సందీప్ భూషణ్

**ఉప్పల్, సెప్టెంబర్ 7 ( మన మీ వార్త):**



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వచ్ఛ వాయు దివస్" కార్యక్రమంలో ఎస్‌బీహెచ్ కాలనీ జనరల్ సెక్రటరీ తుమ్మల సందీప్ భూషణ్, కాలనీ అధ్యక్షుడు మహమ్మద్ గఫూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ భూషణ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టేందుకు పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇటీవల నేపాల్‌లో సంభవించిన ప్రకృతి విపత్తును ప్రస్తావిస్తూ, ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. పర్యావరణానికి హాని కలిగించే చర్యలను తగ్గించి, స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. భవిష్యత్ తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన భూమిని అందించాలంటే ఇప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సందీప్ భూషణ్ సూచించారు.



## స్పీకర్‌కు ఎమ్మెల్సీ మధు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**కరీంనగర్ :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్సీ తాతా మధు, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల రంగు టీ షర్టు, వాటిపై అసభ్యకరంగా రాసి ఉండటం వల్లలో పోలీసులు వారిని అసెంబ్లీలోకి వెళ్లకుండా గేటు వద్ద అటకాయించారని, ఈ క్రమంలో పోలీసులను, స్పీకర్ ను ఎమ్మెల్సీ మధు ధూషణలకు దిగారని, అతడి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వెంటనే స్పీకర్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌పి చైర్మన్ ఒగ్గు దామోదర్, , మాజీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గాజ శ్రీనివాస్, ఉప సర్పంచ్ మచ్చ కుమార్ , వార్డు సభ్యులు ఎలిగే సతీష్, బొనగం రమేష్, కుంట శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు కర్రావుల సందీప్, బోనగిరి శ్రీనివాస్, శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో లఘుసాని శ్రీనివాస్ గౌడ్ ఘన విజయం

**– 55 ఓట్ల మెజారిటీతో అధ్యక్షుడిగా ఎన్నిక**

**రామంతాపూర్, సెప్టెంబర్ 7 ( మన మీ వార్త):**





గాంధీనగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో లఘుసాని శ్రీనివాస్ గౌడ్ ఘన విజయం సాధించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఎన్నికల్లో ఆయన తన ప్రత్యర్థి గుడిస సుమన్‌పై 55 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో మొత్తం 319 ఓట్లు పోలవగా, అందులో 6 ఓట్లు చెల్లనివిగా నమోదయ్యాయి. లఘుసాని శ్రీనివాస్ గౌడ్‌కు 184 ఓట్లు, గుడిస సుమన్‌కు 129 ఓట్లు లభించాయి. దీంతో శ్రీనివాస్ గౌడ్ 55 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లఘుసాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించిన గాంధీనగర్ కాలనీ వాసులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అందరినీ కలుపుకొని గాంధీనగర్ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. కాలనీ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తానని, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గాంధీనగర్ అభివృద్ధే లక్ష్యంగా, కాలనీ కుటుంబ సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్ ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ రఫీ తో పాటు కాలనీ ప్రతినిధులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి:

**– జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

**నిర్మల్ జిల్లా, సెప్టెంబర్ 07(మీ వార్త న్యూస్)**



రానున్న వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.

సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న వినాయక ఉత్సవాల నిర్వహణపై పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మతాల పండుగలు సహోదర భావంతో, కలిసి మెలసి జరుపుకోవాలన్నారు. వినాయక ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గణేష్ ఉత్సవాలు మొత్తం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వైర్లను సరి చేస్తామని చెప్పారు. ఉత్సవ నిర్వాహకులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తమ వంతుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. అలాగే వినాయక నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేసి శోభాయాత్రకు అనుకూలంగా మారుస్తామని వివరించారు. వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా పూర్తయ్యేందుకు నిర్వాహకులు సహకరించాలని కోరారు.

వినాయక ఉత్సవాలు శాంతియుతంగా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటాం: జిల్లా ఎస్పీ జానకి షర్మిల.

ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో గణేష్ ఉత్సవాలు మొత్తం ప్రశాంతంగా పూర్తయ్యేలా పోలీసు శాఖ తరుపున తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వేడుకలకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంబంధిత అధికార యంత్రాంగంతో పోలీసు శాఖ సమన్వయంతో పని చేసి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వినాయక ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేలా చూస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, శాంతి కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర వేతన సలహా మండలి లో సిఐటియును చేర్చాలని ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన

**నిర్మల్ జిల్లా , సెప్టెంబర్ 07(మీ వార్త న్యూస్)**



ఈ రోజు జిల్లా కేంద్రంలో సిఐటియు నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం తరపున నికరంగా, నిజాయితీగా పోరాటాలు నిర్వహిస్తూ అనేక ఉద్యమాలను పోరాటాలను నడుపుతున్న సిఐటియును కేంద్ర కనీస వేతనాల సలహా బోర్డులో సిఐటియు తో పాటు ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి, సెంట్రల్ ట్రేడ్ యూనియన్లను సలహా బోర్డులో తీసుకోకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలు చేపట్టడంలో ఇది ప్రత్యక్ష నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. యజమానుల తరపున కార్పొరేట్ల తరపున ఉండే బిఎంఎస్ తదితర కార్మిక సంఘాలను కలిస వేతనాల సలహా బోర్డులో నియమించి, కార్మికుల తరపున పోరాటాలు చేస్తున్న సిఐటియు లాంటి పెద్ద కార్మిక సంఘాన్ని పక్కకు పెట్టడం కార్మికులకు అన్యాయం చేయడమేనని, కార్మిక హక్కుల కోసం వేతనాలు పెంపుదలకై ,ఉద్యోగ భద్రత కోసం కనీస సౌకర్యాల కోసం, నిరంతరం పోరాడుతున్న సిఐటియును కనీస వేతనాల సలహా బోర్డులో వెంటనే తీసుకొని కార్మికుల పక్షాన వేతనాలు నిర్ణయించడంలోనూ యాజమాన్యాలతో ప్రభుత్వంతో త్రైపాక్షిక చర్చలు జరపడానికి అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి కార్మిక హక్కుల కోసం కనీస వేతనాల కోసం, కార్మికుల జీవన భద్రత కోసం పోరాడుతున్న సిఐటియుకు కనీస వేతనాల సలహా బోర్డులో తీసుకోకపోవడం దుర్మార్గమని ,మోడీ ప్రభుత్వాన్ని బిజెపిని విమర్శించారు.

సంఘటిత, అసంఘటిత రంగంలో రాజీలేని పోరాటాలు చేస్తున్న సిఐటియుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు . భవనిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును కూడా ఎత్తివేయాలని ఆలోచన చేస్తున్న బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం తన విధానాలను మార్చుకొని సీఐటీయూ కనీస వేతనాల బోర్డులో నియమించాలని డిమాండ్ చేశారు ఇందులో మున్సిపల్ గ్రామపంచాయతీ భవన నిర్మాణ తదితర రంగాల కార్మికులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ వెస్లీ , నాయకులు నారాయణ, పోశెట్టి లక్ష్మి, రవి, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు

# 420 హామీల అమలుపై డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం

**– కేటీఆర్ అరెస్టుకు నిరసనగా ఉప్పల్ రింగ్‌రోడ్డులో బీఆర్ఎస్ నేతల ధర్నా: టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్**

**ఉప్పల్, సెప్టెంబర్ 7 ( మన మీ వార్త):**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు నేర్దం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల గొంతుకై, ప్రజల పక్షాన అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు బయలుదేరిన సమయంలో కేటీఆర్‌ను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను పూర్తిగా విస్మరించి ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అణచివేసేందుకు పోలీసు బలగాలను ఉపయోగించడం సరికాదన్నారు. ప్రజల తరపున మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అణచివేయలేరని భాస్కర్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేటీఆర్ అరెస్టుకు నిరసనగా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ ఉప్పల్ రింగ్‌రోడ్డులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## బీజేపీ 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య వ్యతిరేకం

- రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు హౌస్ అరెస్ట్



రామంతపూర్, సెప్టెంబర్ 7 ( మన మీ వార్త):

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా వారి విద్యాభవిష్యత్తును అంధకారంలోకి నెడుతోందని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనకుండా అడ్డుకునేందుకు రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావును సోమవారం ఉదయం నుంచి పోలీసులు హౌస్ అరెస్ట్ చేసినట్లు ఆయన కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వ భయానికి, అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు బకాయిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యలపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఫీజు బకాయిల కోసం బీజేపీ అసెంబ్లీ ముట్టడి

విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడుతున్న బీజేపీ నాయకుల అరెస్ట్

ఉప్పల్, సెప్టెంబర్ 7 ( మన మీ వార్త):



విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను గన్‌పార్క్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని కంచన్‌బాగ్, శాలిబండ, ఆసిఫ్‌నగర్ తదితర పోలీస్ స్టేషన్లకు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ల వీరేందర్ గౌడ్, ఉప్పల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, మచ్చ లక్ష్మణ్ గౌడ్, తాళ్ల ఆనంద్ గౌడ్, ఆలే నరేందర్, చోటే మియా, ముత్యాల కృష్ణారెడ్డి, జర్రిపోతుల బాలకిషన్, బీజేవైఎం నాయకుడు రాగం అర్జున్, కమలాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.
ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం, వారి భవిష్యత్తు కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఫీజు బకాయిలు పూర్తిగా విడుదల చేసే వరకు తమ ఆందోళనలను కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

## వరంగల్, జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజావాణి





మన మీ వార్త సెప్టెంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె కిషోర్ కుమార్, లోకల్ బాడీ వైవి గణేష్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ ప్రజావాణికి మొత్తం 160 దరఖాస్తులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు 54, జీడబ్ల్యూఎంసీ కి 40 , హౌసింగ్ శాఖకు 12, డిఆర్డివో 11, ఇతర శాఖలకు సంబంధించిన 43 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణిలో రెవెన్యూ, హౌసింగ్, జీడబ్ల్యూఎంసీ డీఆర్డివో పరిధిలోని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులే అధికంగా వచ్చాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిశీలించి,పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గణేష్ గారు. పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి ఉదయం 10 గంటలకు ప్రారంభమైనదని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కే. కిషోర్ కుమార్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఎంహెచ్‌వో డా. రాజారెడ్డి, డీఆర్డీవో నాగ పద్మజ , జడ్పీ సీఈవో వసంత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ వినతులను సమర్పించారు.

# అనారోగ్యంతో కోలుకున్న పండ్ల వ్యాపారిని పరామర్శించిన ఇర్షాద్ ఖాన్( ఉప్పల్ ఖాన్ )

ఉప్పల్, సెప్టెంబర్ 7 ( మన మీ వార్త):

బీరప్పగడ్డ డివిజన్ రామాలయం ప్రాంతానికి చెందిన స్థానిక పండ్ల వ్యాపారి ఇటీవల గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన అనారోగ్యంతో టీఎక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి నారాయణలోని తన నివాసానికి చేరుకున్నారు. హనుమాన్ టెంపుల్ సమీపంలోని సోమవారం మార్కెట్ వద్ద పండ్ల బండిపై పండ్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న ఆయన అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న బీరప్పగడ్డ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) నారాయణకు వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఇర్షాద్ ఖాన్ ధైర్యం చెప్పి, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను కూడా కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం, ఆపద సమయంలో ధైర్యం చెప్పడం మానవత్వానికి నిదర్శనమని ఇర్షాద్ ఖాన్ అన్నారు. అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకుని తిరిగి ఆరోగ్యంగా రోజువారీ జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు. తనకు, తన కుటుంబానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలతో పాటు వారి వ్యక్తిగత కష్టసుఖాల్లోనూ అందుబాటులో ఉంటూ, ప్రతి ఒక్కరికీ అండగా నిలవడమే తన లక్ష్యమని ఇర్షాద్ ఖాన్



తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఇర్షాద్ ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించి ధైర్యం చెప్పినందుకు ఆయనను అభినందించారు.

# కాంగ్రెస్ 420 హామీల అమలుపై బీఆర్ఎస్ పార్టీ వినతిపత్రం అందజేత

- అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్
- తహసీల్దార్ వెంకటేష్ వినతి పత్రం అందజేత..
- 1000 రోజుల పాలనలో 420 హామీలపై వినతిపత్రం....

పటాన్ చేరు సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి :

పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 420 హామీల అమలుపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి , మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ కలిసి అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ని కలిసి ప్రజల సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని ఎన్నికల హామీలపై వినతిపత్రం అందజేశారు. రైతులకు రైతుభరోసా, కౌలు రైతులకు ఆర్థిక సహాయం, రైతు కూలీలకు భరోసా, మహిళలకు



మహాలక్ష్మి పథకం, నిరుద్యోగులకు ఉద్యోగాలు భృతి, విద్యార్థులకు విద్యాభరోసా, పెన్షన్ల పెంపు, ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం, బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు ఇచ్చిన హామీల అమలు తదితర అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానం చేసిన సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలనే డిమాండ్‌తో, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో భాగంగానే ఈ వినతిపత్రాన్ని సమర్పించడం జరిగిందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే



అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు , నవనీత జగదీష్,కవితా శ్రీనివాస్ రెడ్డి, మంజుల ప్రమోద్ రెడ్డి, యూసుఫ్ ,మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు,మాజీ యునుస్, సీనియర్ నాయకులు దాసు యాదవ్, చంద్రశేఖర్,రాజు, చౌటకూరి మహిపాల్ రెడ్డి, లింగం గౌడ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించాలి

- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్

మన మీ వార్త సెప్టెంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి, సహజ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కోరారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ), హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రారంభించారు.
ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని కోరుతూ గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్



పారిస్ (పీవోపీ), రసాయన రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను చెరువులు,కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి కాలుష్యం ద్వారా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. ప్రజలు పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా నీటి వనరులను, ప్రకృతిని కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.



వినాయక చవితి సందర్భంగా భక్తి భావంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సహజంగా కలిసిపోయే మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పండుగను పర్యావరణహితంగా నిర్వహించవచ్చని తెలిపారు.
ఈ కార్యక్రమంలో హనుమకొండ టీజీపీసీబీ నోడల్ అధికారి బి. జీమూత వాహన, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

# హనుమకొండ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



- పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

మన మీ వార్త సెప్టెంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారంపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలపై ఫిర్యాదులను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఎన్. రవి స్వయంగా స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను శాఖల వారీగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి



కార్యక్రమంలో సమర్పించిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తులపై తీసుకున్న చర్యలపై దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని అధికారులకు సూచించారు.
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాస్థాయిలో 123, డివిజన్ 23, మండల ఆఫీసర్స్ స్థాయిలో 123 (మొత్తం 269)దరఖాస్తులను అందజేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ శేషాద్రి, డిఆర్ఓ శ్రీనివాస్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై తాతా మధు వ్యాఖ్యలు దళిత ద్రోహానికి పరాకాష్ట

**– ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఫైర్**

**ఉప్పల్, సెప్టెంబర్ 7 ( మన మీ వార్త):**



తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌తో పాటు ఆయన తల్లిని కించపరిచేలా మాట్లాడటం బీఆర్ఎస్ సంస్కృతికి నిదర్శనమని ఆయన విమర్శించారు. అందరితో సౌమ్యంగా, గౌరవంగా వ్యవహరించే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగతంగా దూషించడం దళితుల పట్ల ఉన్న కుల అహంకారాన్ని ప్రతిబింబిస్తోందని పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. దళితుల పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబానికి మొదటి నుంచీ చిన్నచూపు ఉందని అన్నారు.

దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని, దళితుడిని ఉప ముఖ్యమంత్రిగా చేసి అవమానించి పదవి నుంచి తొలగించారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం దళితుడైన గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీ స్పీకర్‌గా ఉన్నత స్థానంలో ఉండటాన్ని ఓర్వలేకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కారంచేడు ఘటన వంటి చారిత్రక ఘటనల నేపథ్యంలో దళితులను కించపరిచే వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలకు తాతా మధుపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, ఆయన ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

స్పీకర్‌ను దూషించిన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్షమాపణలు చెప్పకపోవడం వారి అహంకారానికి నిదర్శనమని పరమేశ్వర్ రెడ్డి విమర్శించారు. దళితుల పట్ల వివక్ష చూపుతున్న బీఆర్ఎస్ పార్టీని దళిత సమాజం ఇప్పటికే దూరం పెట్టిందని ఆయన పేర్కొన్నారు.

# ప్రజా పాలన లేక రాక్షస పాలన?

**– ప్రజాపాలన పేరుతో రాక్షస పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ సర్కారును గద్దె దించాలి ....**

**– కాప్రా సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ....**

**కాప్రా, సెప్టెంబర్ 7 :(వార్త ప్రతినిధి)**

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల నిరంకుశ పాలనకు 420 హామీలను నెరవేర్చాలని ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ కు నిరసన పత్రం అందజేశారు ....

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచనల మేరకు ఈరోజు కాప్రా సర్కిల్ కార్యాలయంలో కాప్రా వంపుగూడ ఏఎస్ రావు నగర్ చర్లపల్లి హౌసింగ్ బోర్డ్ మీర్పేట్ డివిజల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కాప్రా డిప్యూటీ కమిషనర్ గారికి కాంగ్రెస్ ప్రభుత్వ అమలు కానీ 420 హామీలను 6 గ్యారంటీలను (1000) వెయ్యి రోజుల దగా పై ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కాప్రా డివిజన్ BRS పార్టీ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్, ఎం.కే బద్రుద్దీన్, కొప్పుల కుమార్, ఎన్ మహేష్, మచ్చ కొండల్ గౌడ్, ఎం.డి గౌస్, మరాఠా రవీంద్రరావు, వడ్లకొండ కృష్ణ గౌడ్, మహిళా నాయకురాలు సరిత నాయక్ లత సరోజ, సీనియర్ నాయకులు మొదలగువారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 హామీలతోటి గద్దెనెక్కి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను మోసం చేయడమే కాకుండా ప్రజా పాలన పేరుతో నిరంకుశ పాలనను రాష్ట్రంలో కొనసాగిస్తూ పుట్టిన బిడ్డ నుండి ముసలి అవ్వ వరకు ఏదైతే కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజలకు లబ్ధి





చేకూరిందో ఈరోజు రేవంత్ రెడ్డి అరాచక పాలనలో ప్రతి వర్గం ప్రతి ఒక్క రంగం నిరంకుశ పాలనకు అతలాకుతలం అవుతున్నారని అన్నారు,

420 హామీలతో 6 గ్యారంటీ ల పేరుతో గద్దె నేకి అరాచక రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ....

- రైతు బీమా, రైతు భరోసా ఎగ్గొట్టి రైతులను మోసం చేసిందని,
- విద్యార్థులకు రెండు లక్షల ఉద్యోగాలు ప్రతి సంవత్సరం ఇస్తానని మోసం చేసి విద్యార్థులను మోసగించిందని,
- ఆడబిడ్డలకు నిరుద్యోగ భృతి 2500 ఇస్తానన, విద్యార్థులకు ఉచితంగా స్కూటీలు ఇస్తామని, రూ 500 కే సిలిండర్ ఇస్తామని, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తామని, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో పాటు తులం బంగారం ఆడపడుచులకు ఇస్తానని, పెన్షన్ ని 2 వేల నుండి 4 వేల కు పెంచుతానని, వికలాంగులకు 4000 నుండి 6000 పెన్షన్ పెంచుతానని, కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేస్తానని , హైడ్రాతో హైదరాబాదును దోచుకు తిన్నారా అని, కొత్తగా 22ఖ జీవో తో రూపాయి రూపాయి కూడా పెట్టి కట్టుకున్న ఇండ్లను ఇండ్ల స్థలాలను ఆక్రమించుకునే యోచనతో పాలను సాగిస్తున్నారని, ఎద్దేవా చేశారు,

నోటికి వచ్చినన్ని హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 100 రోజులలో పూర్తి చేస్తానన్న చార్సోబీస్ హామీలల్లో వెయ్యి రోజులు పూర్తయిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని....

తొందరలో ప్రజలు ప్రజా పాలన పేరుతో మోసం చేస్తున్న రాక్షస పాలన కాంగ్రెస్ సర్కారుని ప్రజలు తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు,

అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టుకు నిరసనగా ఈసీఐఎల్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి....

అరెస్ట్ అయిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను వెంటనే విడుదల చేయాలని నిరసన తెలిపారు.

కార్యక్రమంలో కాప్రా, వంపుగూడ , ఎ.ఎస్ రావు నగర్, చర్లపల్లి, హౌసింగ్ బోర్డ్, మీర్పేట్ డివిజన్ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ప్రారంభించిన సీపీ

**(మన మీ వార్త న్యూస్):- సెప్టెంబర్ 07, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ అండగా నిలిచింది. 60 రోజుల ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య సోమవారం ప్రారంభించారు. 200 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్నారు.

పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీ-రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని గిరిరాజు ప్రభుత్వ కాలేజీ ఆడిటోరియంలో సీపీ ప్రారంభించారు. కానిస్టేబుల్, సబ్-ఇన్‌స్పెక్టర్ తదితర ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ, సరైన




మార్గదర్శకత్వం అందించడంతో పాటు పోటీ పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా వారిని తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

**60 రోజుల పాటు ఉచిత శిక్షణ**

ఈ ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం 60 రోజుల పాటు కొనసాగుతుంది. హైదరాబాద్‌కు చెందిన భాగ్య కిరణ్ ఇన్?స్టిట్యూట్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, నిపుణులతో శిక్షణ అందించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ తరగతులు సాగుతాయని సీపీ తెలిపారు.

**యువత లక్ష్యాన్ని సాధించాలి**

సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం అందించడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. పోలీస్ ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువతకు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ 60 రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకొని లక్ష్యాన్ని సాధించాలన్నారు.

# ప్రతిపక్షం లేకుండా అసెంబ్లీని నడుపుతారా?

**– ఇదేనా ప్రజాస్వామ్యం?**

**– ఇదేనా ప్రజా పాలన?**

**– కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులా?**

**– నల్ల టీ షర్టులతో నిరసన తెలుపుతూ అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టుపై మండిపడ్డ కొడారి రమేష్ యాదవ్**

**భూపాలపల్లి సెప్టెంబర్ 07 మీ వార్త**

100 రోజులు చెప్పి 1000 రోజులైనా హామీలను నెరవేర్చని కాంగ్రెస్ అసమర్థ పాలనపై నిరసన తెలుపుతూ..బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీ షర్టులు ధరించి అసెంబ్లీకి వెళుతుంటే..వేలాది మంది పోలీసులను అడ్డుపెట్టుకొని..అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేశారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అక్రమ అరెస్టును నిరసిస్తూ..భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు నేతృత్వంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్యలు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు..అక్రమ అరెస్టులకు తెరలేపారని మండిపడ్డారు. ప్రజా ప్రతినిధులను, బీఆర్ఎస్ నాయకులను అసెంబ్లీకి రానీయకుండా అడ్డుకున్నంత మాత్రాన తమ పోరాటం ఆగిపోదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. ప్రతిపక్షం లేకుండా అసెంబ్లీని నడుపుతారా..? అంటూ నిలదీశారు. ఇదేనా ప్రజాస్వామ్యం..? ఇదేనా మీ ప్రజా పాలన అంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ నల్ల టీ షర్టు వేసుకొని పార్లమెంటుకు వెళ్లొచ్చు..కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాత్రం నల్ల టీ షర్టులతో అసెంబ్లీకి వెళ్లొద్దా..? అని వారు ప్రశ్నించారు. 100 రోజులు



చెప్పి.. 1000 రోజులైనా హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరుగు తిరుగుబావుటా ఎగురవేసి..కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి 420 మోసపూరితమైన హామీలనిచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి..ప్రజలకు బాకీ పడ్డ పథకాలను అమలు చేయాలని బాకీ కార్డు ద్వారా మండల నోడల్ అధికారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, నైనకంటి ప్రభాకర్ రెడ్డి, దానబోయిన రాములు, పెంతల రాజేందర్ రెడ్డి, గుడిమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత స్పీకర్‌పై అహంకార వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని అవమానించడమే..!

**– టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళి కృష్ణ..**

**పటాన్ చేరు సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి :**



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతున్న నేపథ్యం లో అసెంబ్లీ ఆవరణలో రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత నేత గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తీవ్ర అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళి కృష్ణ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సభాపతి స్థానంలో ఉన్న ఒక దళిత నాయకుడిని ఉద్దేశించి ఇష్టారీతిగా మాట్లాడటం బీఆర్ఎస్ పార్టీకున్న దళిత వ్యతిరేక భావజాలానికి, అహంకారానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. అత్యున్నత ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగ విలువలను బీఆర్ఎస్ నేతలు కించపరుస్తున్నారని విమర్శించారు.స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో పాటు దళిత సమాజానికి తాతా మధు, బీఆర్ఎస్ అధినాయకత్వం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.సభాపతి గౌరవాన్ని దిగజార్చేలా అసెంబ్లీ ప్రాంగణంలో వ్యవహరించిన ఎమ్మెల్సీ తాతా మధుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.దళిత వర్గానికి చెందిన నాయకుడు అత్యున్నత స్థానంలో ఉండటం ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, దళిత బహుజన సంఘాల భాగస్వామ్యంతో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని బాలమురళి కృష్ణ హెచ్చరించారు.

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిపై పోలీసుల తీరు దారుణం: మన్సూర్

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ (7):**



అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ముఖ్యంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిపై సోమవారం పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరం అని మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్ ఆరోపించారు.ప్రజల పక్షాన నిలబడి,ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అసెంబ్లీని వేదికగా చేసుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అడ్డుకోవడం దారుణమని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మన్సూర్ అన్నారు.ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును ఆయన తీవ్రంగా ఖండించారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతమధు వ్యాఖ్యలపై ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఫైర్

**(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 07 : (నిజామాబాద్ జిల్లా ప్రతినిది):-**



ఎమ్మెల్సీ తాత మధుసూదన్ (తాత మధు) అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్?పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు.

**నీచమైన వ్యాఖ్యలు**

భూపతిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా నీచమైన రాజకీయంగా తాత మధు వ్యాఖ్యలను అభివర్ణించారు. గౌరవప్రదమైన ఓ స్పీకర్ ను అవమానించే విధంగా సభ వెలుపల వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈ చర్యలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా తాత మధు సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. అటు బీఆర్ఎస్ నాయకులు సభ వెలుపల చేస్తున్న చేష్టలను తప్పుబట్టారు. తమ కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య హక్కుగా ప్రతి సభ్యుడికి మాట్లాడే అవకాశం కల్పిస్తామని, ఇప్పటివరకు ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్? సభకు రాకపోవడం సిగ్గుచేటన్నారు.

## హామీలు అమలు చేయాలి.. కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ ధర్నా



**(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 07, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ నాయకులు నిరనస తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, 13 డిక్లరేషన్ లు, 6 గ్యారెంటీల పేరుతో నమ్మించి అధికారంలోకి వచ్చిందన్నారు. 100 రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని చెప్పి వెయ్యి రోజులు పూర్తి అయిన ఇప్పటి దాకా ఒక్క హామీ పూర్తి కాలేదని మండిపడ్డారు. వెంటనే హామీలు అమలు చేయాలని డిమాండ్? చేశారు.

**తులం బంగారం ఇవ్వాలి**

కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లు మహిళలకు ప్రతి నెలా రూ.2500, కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇవ్వాలని బిగాల డిమాండ్ చేశారు. ప్రతి పంటకు రైతు భరోసా, కొరత లేకుండా ఎరువుల పంపిణీ, పంటలకు బోనస్, 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ అందించాలన్నారు. అర్హులైన నిరుద్యోగ యువతకు, నిరుద్యోగ భృతి, ఉద్యోగం, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

(మనమీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 07, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నగరంలోని పూలాంగ్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ ప్రభుత్వం హామీలు ఇచ్చి వెయ్యి రోజులు గడిచినా ఇప్పటివరకు వాటిని తీర్చలేదని విమర్శించారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతోనే, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశామన్నారు. "అయ్యా... మీరైనా ఈ ప్రభుత్వానికి కళ్లు తెరిపించి, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చూడండి" అని అంబేద్కర్ ని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతుకిరణ్ శేఖర్,నగర అధ్యక్షులు సిర్ప రాజు,మాజీ నుడా చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,సుజిత్ సింగ్, నవీద్ ఇక్బాల్ ,అబ్దుల్ మతీన్, జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఖండిస్తున్నాం

– ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు చేసిన అనుచిత ప్రవర్తన తీరు పట్ల ఉమ్మడి

పరకాల ప్రతినిధి మన మీ వార్త



పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న ఒక నాయకుడిని ఉద్దేశించి ఇలాంటి అహంకారపూరితమైన, బాధ్యతారాహిత్యమైన మాటలు మాట్లాడటం తాతా మధుసూదన్ రావు అపరిపక్వతకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నతమైన స్పీకర్ స్థానానికి ఒక గౌరవం ఉందని, ఆ గౌరవాన్ని మంటగలిపేలా వ్యవహరించడం శోచనీయమని విమర్శించారు. దళిత వర్గానికి చెందిన నాయకుడు ఉన్నత స్థానంలో ఉండటాన్ని ఓర్వలేకనే ఇలాంటి చౌకబారు విమర్శలకు దిగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులు విచక్షణ కోల్పోయి అహంకారంతో మాట్లాడుతున్నారని, రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులపై నోరు పారేసుకుంటే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. తాతా మధుసూదన్ రావు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్ గడ్డం ప్రసాద్ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని బొమ్మకంటి చంద్రమౌళి డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకులపై గానీ, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వ్యక్తులపై గానీ ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతమైతే ప్రజల పక్షాన తగిన బుద్ధి చెబుతామని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## ఆరు గ్యారెంటీ లపై టిఆర్ఎస్ నేతలు భారీ ఎత్తున ధర్నా



పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా మండల కేంద్రంలో శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గండ్ర దంపతుల పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజు లు అవుతున్న ఏయొక్క హామీ అమలు చేయకపోగా కాలయాపన చేస్తూనందున హామీలు అమలు చేయాలని ప్రజావాణిలో ఎంపీడీవో గారికి ప్రజా సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడమైనది అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లను నల్ల టీ షర్టులతో నిరసన తెలుపుతూ ఉంటే అసెంబ్లీకి పోకుండా అడ్డుకోవడాన్ని నిరసిస్తూ అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ మందార పేట హైవే రోడ్డుపై భారీ ఎత్తున నిర్వహించారు

## బీఆర్ఎస్ సమరభేరి కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీల వైపల్యాలపై

పరకాల ప్రతినిధి మీ వార్త



పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు 420 హామీల అమలులో వైఫల్యం.. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగడుతూ ఈరోజు పరకాల మున్సిపల్ పరిధిలోని ప్రజావాణిలో 420 హామీల అమలుపై ఆర్డీఓ గారికి,మున్సిపల్ కమీషనర్ మరియు ఎంపిడివో వినతి పత్రం సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ మండలి నిర్వాహకులు తప్పకుండా నిబంధనలు పాటించాలి

(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 07, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



గణేష్ మండలి నిర్వాహకులు పోలీసు శాఖ సూచించిన నిబంధనలు తప్పకుండా పాటించాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.గణేష్ విగ్రహ ఏర్పాటు కోసం ప్రజల నుండి డబ్బులను బలవంతంగా వసూలు చేయరాదని,గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, స్థలం కోసం సంబంధిత శాఖల వారికి సమాచారం ఇవ్వాలన్నారు. గణేష్ మండళ్ల వద్ద సందర్శించే మహిళలపై, యువతులపై ఈవ్ టీజింగ్" జరుగకుండా చూడాలని, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా డి.జె / డి.జె మిక్సర్స్ / హైఫిడిలిటి ( హైఫై ) సౌండ్సిస్టమ్ ఇక్విప్మెంటు విషయంలో చాలా జాగ్రతలు వహించాలని సీపీ సూచించారు. రాత్రి 10 గంటలకు " లౌడ్ స్పీకర్లు" ఆఫ్ చేయాలని,ఈ విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలను పాటించాలని,లేని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకొనబడునన్నారు.డి.జే లు పూర్తిగా నిషేదం తీసుకోవాలని, మైక్ పర్మీషన్ కోసం సంబంధిత ఎ.సి.పి ని సంప్రదించి తప్పని సరిగా పర్మిషన్ తీసుకోవాలన్నారు.విద్యుత్ సరఫరా ఆగకుండా వీధి దీపాలు వెలిగేటట్లు చూడవలెనని, షార్టు సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ను ఉపయోగించాలి. ప్రతీ చోట ఎమ్.సి.బి ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలుగజేసే ఎటువంటి చిన్న సమాచారాన్ని అయిన మీ దగ్గరలోని పోలీసులకు, లేదా డయల్ 100 కు ఫోన్ చేయగలరు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 87126-59700 కు తెలపాలన్నారు. గణేష్ మండలి వద్ద ఉదయం, రాత్రి వేళలో ఇద్దరూ లేదా ముగ్గురికి తక్కువ కాకుండా తమ కమిటీ మెంబర్ల ను మండలి వద్ద ఉంచవలెనని, పోలీస్ వారు చెకింగ్ కు వచ్చినప్పుడు ప్రతీసారి ఉండాలని, మండపం దగ్గర అసాంఘిక చర్యలు లేకుండా చూసుకోవాలన్నారు. అపరిచిత వ్యక్తుల గూర్చి సమాచారం తెలియజేయాలని, మీ దగ్గరలో ఎవ్వరయిన అనుమానస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచూలు వదిలినట్లయితే వాటిని తాకరాదని అట్టి సమాచారం దగ్గరలోని పోలీస్ అధికారులకు తెలుపాలన్నారు. గణేష్ మండళ్ల వద్ద ఏప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలని, మరియు ఫైర్ బాల్స్ సమకూర్చుకోవాలన్నారు. యువకులు కోపతాపాలకు వెళ్లకుండా " సంయమనం" పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి " రూమర్స్ (పుకార్ల) ను నమ్మరాదన్నారు.ప్రజలకు అసౌకర్యం కలుగ కుండా నిరంతర పోలీస్ నిఘా ఏర్పాటు చేయబడిందని, సంబంధిత నిర్వాహకులు అవసరం నిమిత్తం ఉపయోగించుట కొరకు మీ దగ్గరలోని పోలీస్ సిబ్బంది ఫోన్ నెంబర్లను రాసి పెట్టుకోవాలన్నారు.గణేష్ భక్తులు, నిర్వాహకులు మద్యపానానికి దూరంగా ఉండాలని, గణేష్ మండళ్ల వద్ద" పేకాట ఆడరాదని, గణేష్ ఉత్సవాలలో" టపాసుల" నిషేదం ఉందన్నారు. నిమజ్జనం రోజు పోలీసు వారు జారీ చేసిన నియమ నిబంధనలు పాటిస్తూ విగ్రహాన్ని (రథాన్ని) "క్యూ" లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతీ రథనికి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు.వినాయక విగ్రహం తీసుకొని వచ్చే రోడ్డులో కానీ వినాయక విగ్రహం తీసుకొని వెళ్లే రూటులో కానీ ఎంత ఎత్తు గలదో అట్టి దారి పొడవున ముందుగానే చూసుకోవాలని,ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందుగానే అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని, ప్రజలు పోలీసులకు ఎల్లప్పుడు సహకరించాలని సీపీ తెలిపారు.

# నిర్బంధాలతో ప్రజా ఉద్యమాన్ని అణచలేరు
# అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీజేపీ నాయకుల అరెస్ట్

– ప్రజా సమస్యలపై గళమెత్తితే ముందస్తు అక్రమ అరెస్టులా?

– బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండించిన పరకాల పట్టణ శాఖ

పరకాల ప్రతినిధి మన మీ వార్త



పరకాల: బీజేపీ రాష్ట్ర శాఖ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ పై శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తామని పోలీసువారిని పర్మిషన్ కోసం వారికి విన్నవించగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లో బిజెపి బలపడుతుందనే పోలీస్ వారిని ఒత్తిడి చేసి పర్మిషన్ ఇవ్వకుండా నిర్బంధం పెడుతుంది ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన పరకాల బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని బీజేపీ పరకాల పట్టణ శాఖ తీవ్రంగా ఖండించింది.

ఈ సందర్భంగా బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్, జిల్లా కార్యదర్శి ఆర్.పి. జయంతీలాల్, పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, నాయకులు సంగా పురుషోత్తం, మిడిదొడ్డి నరేష్, బాసాని సోమరాజు తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు.

ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయడం, బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం ద్వారా ప్రభుత్వం తన అసమర్థతను, ప్రజా సమస్యలపై ఉన్న భయాన్ని బయటపెట్టుకుంటోందని బీజేపీ నాయకులు మండిపడ్డారు.

ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, ఆ హక్కును కాలరాస్తూ పోలీసు బలంతో బీజేపీ ఉద్యమాలను అడ్డుకోవడం సరికాదని అన్నారు. అరెస్టులు, నిర్బంధాలు, అక్రమ కేసులతో బీజేపీ ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు.

ప్రజల కోసం ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా? ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే నిర్బంధిస్తారా? అని ప్రభుత్వాన్ని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. పోలీసు నిర్బంధాలకు భయపడేది లేదని, ప్రజా సమస్యలపై పోరాటం ఆపేది లేదని, అవసరమైతే మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని బీజేపీ పరకాల పట్టణ శాఖ నాయకులు హెచ్చరించారు.

# కనీస వేతనాల సలహా మండలి నుంచి సీఐటీయూను తొలగించడం దుర్మార్గం

– కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించాలి

నాచారం, సెప్టెంబర్ 7 ( మన మీ వార్త):


కనీస వేతనాల సలహా మండలి నుంచి సీఐటీయూ ప్రాతినిధ్యాన్ని తొలగించడం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరికి నిదర్శనమని సీఐటీయూ నాయకులు తీవ్రంగా ఖండించారు. కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, ట్రస్టులు తదితర కార్మిక సంక్షేమ సంస్థల్లో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ వంటి కార్మిక సంఘాల ప్రాతినిధ్యాన్ని ఏకపక్షంగా తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గానికి అన్యాయం చేస్తోందని సీఐటీయూ నాయకుడు పి.గణేష్ విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర సీఐటీయూ కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణ ఫుడ్స్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పి.గణేష్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కులు, కనీస వేతనాలు, సామాజిక భద్రత వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకునే సంస్థల్లో కార్మిక సంఘాల ప్రాతినిధ్యం ఎంతో కీలకమని అన్నారు. కార్మిక సంఘాల గొంతును అణచివేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.కార్మిక సంఘాల ప్రాతినిధ్యాన్ని తక్షణమే పునరుద్ధరించాలని, కనీస వేతనాలను సముచితంగా పెంచాలని, పీఎఫ్, ఈఎస్ఐ తదితర సామాజిక భద్రతా హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రమేష్, మహేష్, రాహుల్, రూపేష్, అక్బర్, దేవగన్, కుర్దుస్, మనీష్, సోనీలాల్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయికి వ్యతిరేకంగా విద్యార్థుల కదం.
# మహిళల భద్రతపై చైతన్యం

**రాజవొమ్మంగి :** గంజాయి నిర్మూలనకు యువతను భాగస్వాములను చేస్తూ, మహిళల భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న లక్ష్యంతో రాజవొమ్మంగిలో సోమవారం విద్యార్థుల అవగాహన ర్యాలీ నిర్వహించారు. రంపచోడవరం డీఎస్పీ ఆదేశాల మేరకు రాజవొమ్మంగి పోలీసులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి హైస్కూల్ నుంచి అల్లూరి సీతారామరాజు సెంటర్ వరకు విద్యార్థులు ర్యాలీగా తరలివెళ్లారు. మహిళల భద్రత, గంజాయి నిర్మూలనపై నినాదాలతో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది. అనంతరం అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో విద్యార్థులతో మానవహారం నిర్వహించి మహిళా చట్టాలు, శక్తి యాప్, గంజాయి దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి గంజాయి వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మత్తు పదార్థాలకు ఆకర్షితులై విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, విద్యార్థి దశలోనే చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గంజాయి విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని, గంజాయి నిర్మూలనలో యువత కూడా బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.సీఐ మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, శక్తి యాప్ వినియోగంపై వివరించడంతో పాటు గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని సూచించారు. మహిళలు, బాలికలు తమకు అందుబాటులో ఉన్న రక్షణ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని, యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని కోరారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కూడా విద్యార్థులకు మహిళా భద్రత, చెడు వ్యసనాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సీఐ, ఎస్ఐ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. హైస్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ నుంచి సెంటర్‌లో నిర్వహించిన మానవహారం వరకు గంజాయి నిర్మూలన, మహిళల భద్రతపై స్పష్టమైన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది. కార్యక్రమంపై విద్యార్థులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# డ్రైనేజీ పూర్తి చేయండి


భారతీయ జనతా ఎస్సీ మోర్చా
వనపర్తి జిల్లా - 509 103
గంధం ప్రవీణ్ కుమార్
శ్రీయుత గౌరవనీయులైన మున్సిపల్ అధికారి,
వనపర్తి మున్సిపాలిటీ గారికి.
కృతజ్ఞతలతో...
గంధం ప్రవీణ్ కుమార్
Office of the Wanaparthy Municipality
ఇ.నెం 6-8/ఎ, రేముద్దుల గ్రామం, పాన్గల్ మండలం, వనపర్తి జిల్లా
Ph: 94409 55050
gandamprkbjp@gmail.com

- 8వ వార్డు బుడగ జంగాల కాలనీవాసుల వినతి
- 40 మీటర్ల మేర అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీతో ఇబ్బందులు
- మురుగునీరు నిల్వ దుర్వాసనతో అవస్థలు
- పందులు, దోమలు, క్రిమికీటకాలతో



ప్రజలకు ముప్పు

- వర్షాకాలంలో మరింత తీవ్రంగా మారుతున్న సమస్య

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో సెప్టెంబర్ 07 మీ వార్త

వనపర్తి టౌన్, వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు బుడగ జంగాల కాలనీలో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పూర్తిచేసి, కాలనీని పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులు కోరుతున్నారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిస్థాయిలో లేకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతూ ఇళ్ల మధ్య దుర్వాసన, అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురుగునీరు నిల్వ, దోమలకు ఆవాసం,కాలనీలో నిలిచిపోతున్న మురుగునీటితో దోమలు, పందులు, క్రిమికీటకాల బెడద పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. దోమలు ఇళ్లలోకి చొరబడుతుండటంతో చిన్నపిల్లలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విషజ్వరాలు, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకముందే



అధికారులు స్పందించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.మిగిలింది 40 మీటర్లే, పూర్తిచేయరా,కాలనీలో సుమారు 40 మీటర్ల మేర డ్రైనేజీ పనులు అసంపూర్తిగా ఉన్నాయని స్థానికులు పేర్కొన్నారు. ఈ చిన్న పనిని పూర్తి చేస్తే మురుగునీటి సమస్యకు కొంతమేర పరిష్కారం లభిస్తుందని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.మున్సిపల్ కమిషనర్ కు వినతి,కాలనీ పరిసరాలను శుభ్రం చేయడంతోపాటు అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీని పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తిన తర్వాత స్పందించకుండా ముందుగానే పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కడమంచి శివ, వార్డు నాయకుడు గుజ్జుల వెంకటేష్, పట్టణ కార్యదర్శి అశ్విని పవన్, ఎం.నరసింహ తదితరులు పాల్గొన్నారు...

# పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

పరకాల ప్రతినిధి మన మీ వార్త

రేగొండ పోలీస్ స్టేషన్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, రేగొండ ఎస్ఐ హేమ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, జజూ భూపాలపల్లి మరియునార్కోట్రిక్స్ డాగ్ సహకారం తో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో భాగిర్తిపేట ఆర్చ్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా, వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు. విచారణలో వారు 1) పొనగంటి దేవేందర్ ఏ దేవ్, దీక్షకుంట(ఎ), భూపాలపల్లి(వీ), 2) అంబాల శివ ఏ సన్నీ, దీక్షకుంట(ఎ), భూపాలపల్లి(వీ), 3) బొల్లం అనిల్ కుమార్గా , కార్ల్‌మార్క్స్ కాలనీ, భూపాలపల్లి గుర్తించబడ్డారు. వారి వద్ద తనిఖీ చేయగా 1 కిలో 180 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడు 3) బొల్లం అనిల్ కుమార్ ఇచ్చిన సమాచారంతో భూపాలపల్లి 6 ×అఙ్రీఅఅవ కాలనీ పరిసరాల్లోని గుడిసెల వద్ద క్లూస్




టీమ్ మరియు స్నిఫర్ డాగ్ సహాయంతో తనిఖీ నిర్వహించగా, పొదల్లో దాచిన మరో 10 గ్రాముల గంజాయి లభించింది. మొత్తంగా 1 కిలో 190 గ్రాముల గంజాయి, సుమారు రూ.59,500/- విలువైన మాదకద్రవ్యం, అలాగే నిందితుల వద్ద ఉన్న మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మరియు ఇతర వస్తువులను పంచుల సమక్షంలో నిబంధనల ప్రకారం ప్యాక్ చేసి సీజ్ చేసి, రేగొండ పోలీస్ స్టేషన్ మల్ఖానాలో భద్రపరిచారు. విచారణలో నిందితులు గంజాయిని ఒడిశా ప్రాంతం నుండి తీసుకువచ్చి భూపాలపల్లి, హనుమకొండ పరిసర ప్రాంతాల్లో అధిక ధరకు విక్రయిస్తున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

ఈ కేసులో ఈ కేసులో ఒడిస్సాలో వీరికి అమ్మిన వాళ్లు మరియు ఇంకా ఎవరెవరు అని త్వర త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి మిగిలినవాళ్లను కూడా త్వరగా పట్టుకొని, గంజాయిని ఎవరు అయిన సేవించిన , సరఫరా చేసిన వారిని ప్రత్యేక బృందాలతో దోర్కబట్టి గంజాయిని అరికడదామని రేగొండ ఎస్సై డి . సుధాకర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

అరెస్టు చేసిన ముగ్గురు నిందితులపై చీణూలా ూాష్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# ప్రజాస్వామ్యానికి సంకెళ్లు..కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఫైర్

పటాన్ చేరు సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి :

- ప్రతిపక్షం గొంతు నొక్కే కుట్ర: మాద్రి పృథ్వీరాజ్ ఆగ్రహం
- ఇదేనా ప్రజాస్వామ్యం ?
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసుల ?

అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న జాతీయ రహదారిపై నిరసన ధర్నా నిర్వహించారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పిలుపు మేరకు జరిగినఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుతో కలిసి బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత సిగ్గుచేటని



మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగబద్ధంగా నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం నేరమా? అని ప్రశ్నించారు.ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల హక్కులను అడ్డుకునేలా ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆ హక్కును కాలరాసే ప్రయత్నాలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తుందని



తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని పృథ్వీరాజ్ అన్నారు. ప్రజల హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టి బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, ఎంపిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి ఐదవ వర్ధంతికి వైకుంఠ రథం అందజేసిన శ్రీ లక్ష్మీరాంరెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి.

తూప్రాన్/ మనోహరాబాద్ సెప్టెంబర్ 7 మన మీ వార్త ప్రతినిధి.

మనోహరాబాద్ మండలానికి చెందిన చిట్కుల రామ్ రెడ్డి ఐదవ వర్ధంతిని పురస్కరించుకొని




శ్రీలక్ష్మిరామ్ రెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్ అధినేత చిట్కుల మహిపాల్ రెడ్డి ఉచిత వైకుంఠ రథం తన సొంత గ్రామమైన మనోహరాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్యలో ప్రారంభించారు.అనంతరం



తూప్రాన్ మున్సిపల్ పరిధిలో తూప్రాన్ నిరుపేద కుటుంబానికి చెందిన వడియారం మహేష్ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో ఆ యొక్క కుటుంబానికి అండగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి తల్లి తండ్రి జ్ఞాపకార్థం ప్రజలలో ఉండాలని అన్ని గ్రామాల ప్రజలు వైకుంఠ రథం వాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు యువకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

## విద్యార్థులకు ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు పోరాటం ఆగదు

- బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్



చిట్యాల: సెప్టెంబర్ 07 మీవార్త

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న .11 వేల కోట్లపైగా ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసే వరకు బీజేపీ విద్యార్థిని, విద్యార్థులకు అండగా నిలుస్తుందని బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. ఫీజు బకాయిల పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో రేవంత్ సర్కార్ ఆటలాడుతోందని ఆయన విమర్శించారు. ఫీజు బకాయిల విడుదల కోసం భారతీయ జనతా పార్టీ చేపట్టిన "ఫీజు బకాయి -- బీజేపీ బడాయి" కార్యక్రమంలో భాగంగా ఈరోజు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైతే మరో ఉద్యమానికైనా బీజేపీ సిద్ధంగా ఉంటుందని బుర్ర వెంకటేష్ గౌడ్ స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సర్పంచ్ గొర్రె శేషి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, రాయిని శ్రీనివాస్ ,ఓదెల శ్రీహరి,పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో బిజెపి నేతల ముందస్తు అరెస్ట్

సెప్టెంబర్ 7 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను,మర్చిపోయిందని విద్యార్థులకు బకాయి పడ్డ ఫీజు రియంబర్స్మెంట్ కొరకు రాష్ట్ర బిజెపి నేతలు సోమవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా వెల్దుర్తి మండలంలోని బిజెపి కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి



పోలీస్ స్టేషన్కు తరలించారు ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడువెంకటేశంజిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు కోదండ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడి తోనే ప్రభుత్వాన్ని నడుపుతుందని మేనిఫెస్టోలో చెప్పిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ పార్టీ ఆటలాడుతుందని త్వరలోనే ఆ పార్టీకి నూకలు చెల్లి రోజులు దగ్గరలో ఉన్నాయని ఆయన మండిపడ్డారు బలవంతపు అరెస్టులతో అసెంబ్లీ ముట్టడిని ఆపలేరని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు లక్ష్మణ్ తో పాటు పలువురు బిజెపి నాయకులను పోలీసుల అరెస్ట్ చేశారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ పై తాతా మధు వ్యాఖ్యలు... ఖండించిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు




మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 07

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు మాట్లాడుతూ..దొరలతో సాహవాసం చేస్తే వచ్చే మాటలు ఇలానే ఉంటాయి, అహంకారానికి అంగి లాగు వేస్తే దీ=ూ మీూా మీూజ లుగా ఉంటారు.లంజాకొడుకు అంటూ అవమానకర మాటలు మాట్లాడిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుసూదన్..అధికారాన్ని ఇచ్చిన ప్రజలను ఉద్దేశించి తిడుతున్నారా..? లేక దలితులు అంటే ఇంతా తక్కువ చేసి మా స్పీకర్ పై అవమానకర మాటలు మాట్లాడిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు గారిపై రాజ, రాు అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. బర్థార్ తాత మధు..!దలిత స్పీకర్ పై అసహనాన్ని ఇలా వ్యక్త పరుస్తున్నారా..? దలితులు అంటే ఇంతా చిన్న చూపా..?మా దలిత సమాజాన్ని కించపరచి మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఇలాంటి మాటలు మాట్లాడిన తాత మధుపై కేసు నమోదు చేసి మా ఆత్మగౌరవాన్ని కాపాడగలరనీ విన్నపం చేశారు.

## పాక్‌లో భారత జట్ల పర్యటనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్..!




పాకిస్తాన్‌లో వచ్చే ఏడాది జరగనున్న సౌత్ ఏషియన్ ఫెడరేషన్ (ూాూఖీ) గేమ్స్‌కు భారత్ తమ బృందాన్ని పంపేందుకు సమ్మతి తెలిపినట్లు ఆ దేశ మీడియా చెప్పుకుంటుంది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది. గతేడాది పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య సంబంధాలు మరింత దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్తాన్‌లో జరిగే క్రీడా పోటీలకు భారత బృందం నిజంగానే వెళ్తుందా అని భారతీయులు చర్చించుకుంటున్నారు. ూాూఖీ గేమ్స్‌లో పాల్గొనేందుకు భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పాకిస్తాన్ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఖాలిద్ మెహమూద్ వెల్లడించినట్లు 'ది న్యూస్ పాకిస్తాన్' అనే వార్తా సంస్థ పేర్కొంది. ది న్యూస్ పాకిస్తాన్ కథనం ప్రకారం.. దక్షిణాసియా ఒలింపిక్ అసోసియేషన్‌కు సంబంధించిన ఉన్నతస్థాయి సమావేశంలో భారత్‌కు ప్రాతినిధ్యం ఉందని మెహమూద్ తెలిపారు. భారత్ నుంచి ఎంత మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటారు.. ఏయే క్రీడాంశాల్లో బరిలోకి దిగుతారు.. అనే వివరాలు వచ్చే ఏడాది జనవరిలో వెల్లడించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ూాూఖీ గేమ్స్‌లో క్రికెట్, హాకీ సహా 28 క్రీడాంశాలు ఉంటాయి. భారత హాకీ జట్టు చివరిగా 2006లో పాక్‌లో పర్యటించగా.. భారత క్రికెట్ జట్టు చివరిగా 2008లో పాక్‌లో పర్యటించింది.

## స్పీకర్ వ్యవస్థపై బీఆర్ఎస్ నేతల అనుచిత వ్యాఖ్యలు దురదృష్టకరం ..లంక దాసరి లావణ్య

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 07



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు లంక దాసరి లావణ్య మాట్లాడుతూ.. శాసన దళిత స్పీకర్ ను అవమానించి దూషించిన తాత మధు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి ,బిఆర్ఎస్10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు దళితులను నిర్దాక్షణంగా అణిచివేయడమే కాకుండా, నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా దళితులను ఇంత ఘోరంగా అవమానించడం బిఆర్ఎస్ పేటెంట్ హక్కుగా కనబడుతుంది. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని వాగ్దానం ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తానని వాగ్దానం తుంగలో తొక్కడమే కాకుండా ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యను పాతాళ లోకానికి తొక్కిపడేశారు. అక్రమ ఇసుక రవాణాకు అడ్డుపడ్డ సిరిసిల్ల దళితులను జీవితంలో కోలుకోలేని విధంగా చిత్రహింసలు పెట్టినారు . నేడు ఏకంగా ఒక అసెంబ్లీ సాక్షిగా దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అహంకారంతో నీచంగా అవమానించడం ప్రజాస్వామ్యంలో చాలా సిగ్గుపడవలసిన విషయం. స్పీకర్ స్థానంలో ఒక వెలమ దొర ఉంటే టిఆర్ఎస్ వాళ్లు ఈ విధంగా అవమానించేవారా? ఒక రాజ్యాంగ పదవిలో ఉండి స్పీకర్ గారి పట్ల దారుణంగా మాట్లాడిన తాత మధుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి అని అన్నారు.

## వారసత్వ భూమిని కబ్జా చేశారని వృద్ధుడి ఆవేదన సూర్యాపేట జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం



మీ వార్త సెప్టెంబర్ 7 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట: తనకు వారసత్వంగా రావాల్సిన భూమిని కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని కబ్జా చేశారని ఆరోపిస్తూ 78 సంవత్సరాల వృద్ధురాలు లాల్ సాబ్, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, పెన్పహాడ్ మండలం చీదెళ్ల గ్రామానికి చెందిన షేక్ నాసర్, తండ్రి లాల్ సాబ్ , చీదెళ్ళ గ్రామ రెవెన్యూ శివారులో మా పూర్వీకుల ద్వారా సర్వే నంబర్లు 519, 520 ,లోని భూమిలో తన పూర్వీకుల నుంచి వారసత్వ వాటాగా 16 ఎకరాల భూమి రావాల్సి ఉందని తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు తన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని కబ్జా చేశారని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన న్యాయం జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగి ఉంటే వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తనకు వారసత్వంగా రావాల్సిన భూమిని తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను వినతిపత్రం ద్వారా కోరారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని వృద్ధురాలు విజ్ఞప్తి చేశారు.

## కుడా చైర్మన్ గుండు సుధారాణికి మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు

మన మీ వార్త సెప్టెంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



హైదరాబాద్: మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కుడా (కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) చైర్మన్ గుండు సుధారాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కుడా చైర్మన్‌గా గుండు సుధారాణి నియమితులైన సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా కుడా పరిధిలో పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేలా సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు. కుడా చైర్మన్‌గా గుండు సుధారాణి విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని మంత్రి ఆకాంక్షించారు.

## గణేష్ మండపాల నిర్వాహకులకు ముఖ్య సూచన

మన మీ వార్త సెప్టెంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



వరంగల్ నగరంలోని గణేష్ మండపాల నిర్వాహకులు తమ మండపానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మట్వాడ పోలీస్ స్టేషన్ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు.

**- ఆన్‌లైన్ నమోదు లింక్:** https://policeportal.tspolice.gov.in/index.htm

మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నమోదు చేసుకుని, పోలీస్ శాఖ సూచించిన భద్రతా, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి.

సహాయం/సందేహాల కోసం మట్వాడ్రా: 8712685005
మట్వాడ పోలీస్ స్టేషన్
వరంగల్ సిటీ పోలీస్

# ఫ్లైయాష్ మాటున 'ఓవర్‌లోడ్' దందా?

- కర్ణాటక పాసింగ్ టిప్పర్ వనపర్తిలో హల్‌చల్
- కెఎ 36 సి 2268లో భారీగా తెల్ల బూడిద రవాణా
- పత్రాలపై ప్రశ్నిస్తే 'మీరు ఎవరు?' అంటూ బట్టీ యజమాని వాగ్వాదం
- 'ఆర్టీఓనే తనిఖీ చేయాలి' అంటూ ప్రశ్నలు
- డీటీవో స్పందన 'రేపు ఉదయం సిబ్బందిని పెట్టి చూస్తాం'









ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో సెప్టెంబర్ 07 మీ వార్త

వనపర్తి జిల్లా, గోపాలపేట: కర్ణాటక నుంచి వనపర్తి జిల్లాలోకి వస్తున్న ఫ్లైయాష్ టిప్పర్ల రవాణాపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం వనపర్తి--గోపాల్పేట రహదారిపై కెఎ 36 సి 2268 కర్ణాటక పాసింగ్ టిప్పర్ భారీగా తెల్లటి బూడిదను తరలిస్తూ కనిపించింది. టిప్పర్‌ను టార్పాలిన్‌తో పూర్తిగా కప్పి తరలిస్తుండటంతో లోడ్, పత్రాలు, అనుమతులపై ప్రశ్నలు తలెత్తాయి.బిల్ ఎక్కడ? ఈ-వే బిల్ ఉందా?ఎన్ని టన్నులు లోడ్ చేశారు? ఓవర్‌లోడ్ ఉందా?వాహనంలో ఉన్నది ఫ్లైయాష్ అని చెబుతున్నప్పటికీ ఏ పరిశ్రమ నుంచి వచ్చింది? ఎవరు పంపారు? ఎవరికి చేరుతోంది? ఇన్వాయిస్, ఈ-వే బిల్, డెలివరీ చలాన్, వెయ్‌బ్రిడ్జ్ స్లిప్ ఉన్నాయా? అన్నది అధికారులు తేల్చాల్సి ఉంది. ఒక సందర్భంలో పత్రాలు చూపించలేదని మాత్రమే అనుమతులు లేవని నిర్ణయించలేం. అధికారిక రికార్డులు, వాహన పత్రాలు, సరుకు పత్రాల తనిఖీతోనే వాస్తవాలు బయటపడాలి. 12 టైర్లు అంత లోడ్ మోయొచ్చా?టైర్ల సంఖ్య కాదు,ఆర్సీలో నమోదైన బరువే ప్రామాణికం.వాహనం ఆర్సీలోని జీవీడబ్ల్యూ, అన్‌లాడెన్ వెయిట్, పెలోడ్, యాక్సిల్ పరిమితుల ఆధారంగానే అనుమతించదగిన బరువు నిర్ణయించాలి. టిప్పర్‌ను అధికారిక వెయ్‌బ్రిడ్జ్‌పై తూకం వేస్తేనే అసలు లోడ్ ఎంత? ఓవర్‌లోడ్ ఉందా? అన్నది స్పష్టమవుతుంది.తాడిపత్రి బట్టీకి బూడిద?గోపాలపేట మండలం తాడిపత్రి గ్రామ శివారులోని ఇటుక బట్టీకి ఈ సరుకు వెళ్తున్నట్లు సమాచారం. ఫ్లైయాష్ వినియోగం ఉంటే కొనుగోలు, రవాణా, నిల్వకు సంబంధించిన పత్రాలు, వర్తించే నిబంధనలు పాటిస్తున్నారా అన్నదీ సంబంధిత శాఖలు పరిశీలించాల్సి ఉంది.
మీరు ఎవరు?' అంటూ బట్టీ యజమాని, వాహనం వివరాలపై విలేకరులు ఆరా తీస్తుండగా బట్టీ యజమాని మల్లేష్ నాయక్ ఫోన్‌లో "మీరు ఎవరు? ఆర్టీఓ ఆపాలి కదా?" అంటూ ప్రశ్నించినట్లు సమాచారం. వాహనాన్ని తనిఖీ చేసి చర్యలు తీసుకునే అధికారం అధికారులదే. అయితే ప్రజా ప్రయోజనానికి సంబంధించిన రవాణాపై ప్రశ్నలు అడిగి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జర్నలిస్టుల బాధ్యత.

**డీటీవో హామీ,రేపు తనిఖీలు...**

ఈ వ్యవహారంపై జిల్లా రవాణాశాఖ అధికారి సురేష్‌కుమార్‌ను వివరణ కోరగా "రేపు ఉదయం మా సిబ్బందిని పెట్టి చూస్తాం . చెక్ చేయిస్తాం" అని తెలిపారు. రాయచూర్ నుంచి వనపర్తికి ఫ్లైయాష్ టిప్పర్లు వస్తున్నట్లు వివరించగా, "అవునా.. రేపు ఉదయం మా సిబ్బందిని పెట్టి చూస్తాం" అని స్పందించారు.ఇక అధికారుల తనిఖీలో తేలాల్సిన ప్రశ్నలుకెఎ 36 సి 2268కు సరైన పర్మిట్ ఉందా?వాహనం నిర్ణీత సామర్థ్యానికి మించి లోడ్ చేసిందా?ఇన్వాయిస్--ఈ-వే బిల్--వెయ్‌బ్రిడ్జ్ వివరాలు సరిపోతున్నాయా?రాయచూర్ నుంచి ఇలాంటి టిప్పర్లు రోజూ ఎన్ని వస్తున్నాయి?
వనపర్తి జిల్లాలో ఎన్ని బట్టీలకు ఫ్లైయాష్ చేరుతోంది?డీటీవో హామీ మేరకు రేపటి తనిఖీల్లో అసలు వాస్తవాలు బయట పడతాయా?ఇప్పుడు అందరి దృష్టి కెఎ 36 సి 2268పై అధికారుల తనిఖీ కోసం ఎదురుచూపులు...



డిటిఓ సురేష్ కుమార్

## గ్రీన్ మెడోస్ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్






- కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి రూ. 3 లక్షల విరాళం అందజేసిన నందారం నరసింహా గౌడ్
- కాలనీల సమగ్ర అభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.

పటాన్ చేరు సెప్టెంబర్ 07 మీ వార్త ప్రతినిధి :

అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ గ్రీన్ మెడోస్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమం, భవన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తన వంతు సహకారంగా రూ. 3 లక్షల ఆర్థిక విరాళాన్ని (డొనేషన్) కమిటీ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీలలో ప్రజలందరూ శుభకార్యాలు, సామాజిక సమావేశాలు నిర్వహించుకోవడానికి కమ్యూనిటీ హాళ్లు ఎంతో అవసరమని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, గ్రీన్ మెడోస్ కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని హామీ ఇచ్చారు.

కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పెద్ద మనసుతో రూ. 3 లక్షలు విరాళంగా అందించిన నందారం నరసింహా గౌడ్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ మాట్లాడుతూ.. కాలనీ ప్రజల ఐక్యత, అభివృద్ధికి తోడ్పడటం ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యత అని తెలిపారు. ప్రజలు ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు భవిష్యత్తులోనూ తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మాజీ కౌన్సిలర్స్,గ్రీన్ మెడోస్ కాలనీ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, , గ్రీన్ మెడోస్ కాలనీ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు మరియుపెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే, మాజీ వైస్ చైర్మన్‌లకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సూర్యాపేట మీద బుల్లెట్ ట్రైన్ వచ్చేవరకు పోరాడుతాం ఆటోనగర్ మెకానిక్ లో మహా ర్యాలీ,దీక్ష

మీ వార్త సెప్టెంబర్ 7 సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా కేంద్రం.. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగా బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లే వరకు ఆటోనగర్ మెకానిక్ సంఘం ఆధ్వర్యంలో తీవ్రంగా పోరాడతామని ఆ సంఘం అధ్యక్షులు రాందేని అదినారాయణ అన్నారు.బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో సోమవారం 25వ రోజు కూర్చున్నారు. ఈ సందర్భంగా మానస నగర్ నుండి ఖమ్మం క్రాస్ రోడ్డు డిమార్ట్ రాఘవ ప్లాజా నల్లాల భావి ఈద్గా రోడ్డు మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బుల్లెట్ ట్రైన్ ఉద్యమం కు25 సంపూర్ణ మద్దతు ఇస్తున్నామనివారన్నారు. 25 రోజు దీక్షలో కూర్చున్న ఆటోనగర్ మెకానిక్ అసోసియేషన్ నాయకులు
ఆటోనగర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు రాందేని ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి గుగులోతు సోమ్లా నాయక్, ఉపాధ్యక్షులు దేశోజు యాదగిరి, కోశాధికారి ఎస్, కె సలీం, కార్యదర్శి కడారి వెంకన్న, సహాయ కార్యదర్శి దీకొండ మల్లయ్య, ఎస్ కె, జానీ, చిలుకూరి శివాజీ, పామిశెట్టి బాలశౌరి, ఎస్ కె పెద్ద మస్తాన్, పందిరిపల్లి శ్రీనివాసరావు, కుంచారపు నాగిరెడ్డి, గంపల బాలయ్య, బి,సంపత్ కుమార్, బంధనాదం, రాజు, పరుచూరి చక్రవర్తి, టీవీఎస్ రమేష్, సతీష్, గుడిపూడి నాగరాజు, లక్ష్మణ్, చంద్రారెడ్డి, ఖాదర్, షేక్ ఖాజా మియా, దీక్షలు కూర్చున్నారు. బుల్లెట్ ట్రైన్ దీక్షకు పలువురి సంఘీభావం బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో 25వ రోజు ఆటోనగర్ మెకానిక్ ల దీక్ష కు మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, బుల్లెట్ ట్రైన్ సాధన కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి, రామనాచారి దేవుడి కుమార్, బూర వెంకటేశ్వర్లు, పేర్ల నాగయ్య, వెలుగు వనిత, నేరెళ్ల మధు, సట్టు నాగయ్య తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

- బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబరు07( మన మీ వార్త):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శైలజకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలు ప్రకటించి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన పాలకులు.. వెయ్యి రోజులు పూర్తయినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారని విమర్శించారు.

**బీఆర్ఎస్ ప్రధాన డిమాండ్లు**

మహాలక్ష్మి పథకం: మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, స్కూటీల పంపిణీని తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆడబిడ్డలకు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు.
రైతాంగానికి భరోసా: ప్రతి పంటకు రైతు భరోసా, బోనస్ అందించాలని, ఎరువుల కొరత లేకుండా చూడాలని, 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ సరఫరా కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12,000 ఆర్థిక సాయం అందించాలని కోరారు.



నిరుద్యోగులు, విద్యార్థులు: అర్హులైన యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యా భరోసా పథకం వర్తింపజేసి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.
సంక్షేమ పథకాలు: వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు పెంచిన రూ.4,000 పింఛన్‌ను తక్షణమే అమలు చేయాలని, ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12,000 సాయం అందించాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు.
పారిశుద్ధ్యం, పాలన: పట్టణాలు, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా పడకేసిందని విమర్శిస్తూ, వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హామీలపై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని హెచ్చరించారు.
ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 420 హామీలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే వరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని జక్క వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, కొడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, శ్యామల శ్రీనివాస్, ఖదీూ అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, బుల్లెట్ శంకర్, జిలాని పాషా, కిరణ్ నాయక్, అమర్ పటేల్, చిరంజీవి, ప్రవీణ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక చవితి, నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- 13వ తేదీలోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: బల్దియా కమిషనర్ వెంకన్న

**మన మీ వార్త సెప్టెంబర్ 05 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం వినాయక చవితి పండగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో వినాయక చవితి, నిమజ్జన ఏర్పాట్లపై కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పండగ నిర్వహణ, నిమజ్జన కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టేందుకు పలు కీలక సూచనలు చేశారు.
వినాయక చవితితో పాటు నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, తాగునీటి వసతి, చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, క్రేన్లకు ఇంధన సరఫరా తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 13వ తేదీలోగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సంసిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.
గణేష్ విగ్రహాలు తరలించే ప్రధాన మార్గాల్లో





రహదారులపై ఉన్న గుంతలు, ప్యాచ్‌వర్క్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, గత సంవత్సరం చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి అవసరమైన చోట మరింత మెరుగైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.
వినాయక మండపాల వద్ద ప్రత్యేక చెత్త బిన్లు ఏర్పాటు చేసి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి నిర్వాహకులకు ముందస్తుగా నోటీసులు జారీ చేయాలని, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో మండపాలను నిరంతరం పర్యవేక్షిస్తూ చెత్త సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.
నిమజ్జన ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా డీఆర్ఎఫ్, రెస్క్యూ, మత్స్య శాఖ సిబ్బంది బోట్లతో సిద్ధంగా ఉండాలని కమిషనర్ సూచించారు. అలాగే హార్టికల్చర్ విభాగం సమన్వయంతో విగ్రహాలు తరలించే మార్గాల్లో



వాహనాలకు, భక్తులకు ఇబ్బంది కలిగించే పెద్ద చెట్ల కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు.
పండగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను నిర్లక్ష్యం లేకుండా అంకితభావంతో పూర్తి చేయాలని కమిషనర్ టి.వెంకన్న స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి శంకర్‌లింగం, ముఖ్య హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, కార్యదర్శి అనిల్ కుమార్, ఆరోగ్య అధికారి డా. రాజేష్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ వైద్య, ఆరోగ్య శాఖ కార్యక్రమల అమలు లో జిల్లా ను ముందంజ లో నిలబెట్టాలి

- గర్భిణులకు నెలవారీ ఆరోగ్య పరీక్షలను నిర్వహించడంపై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్

**మన మీ వార్త సెప్టెంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

జిల్లాలో విస్తృతంగా ఎన్సిడీ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహించాలి. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల అమలుతీరు, గర్భిణీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ కేసులు,తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం పభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉండే గర్భిణులకు నెలవారీ ఆరోగ్య పరీక్షలను నిర్వహించడంపై వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.
సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల అమలుతీరు, గర్భిణీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ కేసులు, తదితర అంశాలపై వైద్య ఆరోగ్య



శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సేవల్లో జిల్లా ముందంజలో నిలవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది మాతా శిశు సంరక్షణ సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు.
అదేవిధంగా ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ ప్రసవాలపై దృష్టి సారించి ఆడిట్ నిర్వహించాలన్నారు.
సిజేరియన్ కేసులు ఎక్కువ జరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులను తరచుగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.
సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు



అందించాలన్నారు. ఇమ్యునైజేషన్ పటిష్టంగా జరగాలన్నారు. ఎన్సీడీ స్క్రీనింగ్ పటిష్టంగా జరిగేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.
ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల పరిధిలోని వైద్య ఆరోగ్య సిబ్బందితో క్షేత్రస్థాయిలో విస్తృత స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహించాలన్నారు.
వైద్య ఆరోగ్య శిబిరాలను ఎక్కువగా నిర్వహించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.
ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డీఐవో డాక్టర్ కృష్ణారావు, అడిషనల్ డీఎంహెచ్ వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఎన్సీడీ అధికారి డాక్టర్ మురళి, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ రజిత, డిప్యూటీ డీఎంహెచ్ వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ఐడీఎస్పీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం

**కరీంనగర్ :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేత కేసీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ మాట్లాడుతూ రాజ్యాంగపరమైన స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ పరుషపదజాలంతో ధూషించడం ఆక్షేపణీ యన్నారు. స్పీకర్ కు భేషరతుగా ఎమ్మెల్సీ మధు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దళితులంటేనే గిట్టని కేసీఆర్, మధు లాంటి వారి అహంకారాన్ని తగ్గించాలంటే శిక్ష తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి దావు సంపత్ రెడ్డి, నుస్తులాపూర్, పోరండ్ల ప్యాక్స్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి,పార్టీ నాయకులు గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, బుదారపు శ్రీనివాస్, కొండలరావు, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేష్, తమ్మనవేణి రమేశ్, పొన్నాల సంపత్, రెడ్డిగాని రాజు, మంచాల అంజయ్య, సంపత్ రెడ్డి, శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, రజాక్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలి

- బల్దియా కమిషనర్ వెంకన్న
- ప్రజావాణిలో 88 దరఖాస్తుల స్వీకరణ



**మన మీ వార్త సెప్టెంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి మెరుగైన పౌర సేవలు అందించడమే బల్దియా ప్రధాన లక్ష్యమని కమిషనర్ టి.వెంకన్న అన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం, జాప్యాన్ని సహించేది లేదని అధికారులను స్పష్టం చేశారు.
సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత విభాగాలకు పంపించి, అధికారులు పరస్పర సమన్వయంతో, మానవతా దృక్పథంతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.
గత వారం ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార పురోగతిని విభాగాల వారీగా కమిషనర్ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, సంబంధిత ఫిర్యాదుదారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.
ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత, జవాబుదారీతనం, వేగం ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కేవలం దరఖాస్తులు స్వీకరించే వేదికగా కాకుండా, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే సమర్థవంతమైన వేదికగా ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు.
ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులు
- టౌన్ ప్లానింగ్ -- 37
- ఇంజినీరింగ్ -- 30
- ఆరోగ్యం, పారిశుద్ధ్యం -- 07
- రెవెన్యూ -- 09
- నీటి సరఫరా -- 04
- ఎలక్ట్రికల్ -- 01

మొత్తం -- 88 దరఖాస్తులు
ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్‌బాబు, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, పన్నుల అధికారి రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్ల అధిక ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి.:లంబాడి విద్యార్థి సేన

- చర్యలు తీసుకోకపోతే అన్ని విద్యార్థి సంఘాలతో ఉద్యమం చేపడతాం

**మీ వార్త సెప్టెంబర్ 7 సూర్యాపేట జిల్లా ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా...
ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఆర్థిక భారం మోపుతున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని లంబాడి విద్యార్థి సేన నాయకులు డిమాండ్ చేశారు. అలాగే నిబంధనల ప్రకారం ఫీజుల వివరాలను డిస్ప్లే చేయని పాఠశాలలపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా డీఈవో అశోక్ కుమార్ గారిని లంబాడి విద్యార్థి సేన నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యలను డీఈవోకు వివరించి, ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లు, ఫీజుల వివరాలను సక్రమంగా డిస్ప్లే చేయకపోవడం వంటి అంశాలపై సమగ్రంగా తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర నాయకులు ధరావత్ రవి నాయక్, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు లకావత్ వీరన్న నాయక్, సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ శివ నాయక్ పాల్గొన్నారు.

## చైతన్యకేతనం కవితా సంపుటిఆవిష్కరణ.



**మన మీ వార్త సెప్టెంబర్ 07 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

వర్ధమాన కవయిత్రి, హిందీ భాషోపాధ్యాయురాలు కలం నుండి జాలువారిన చైతన్య కేతనం కవితా సంపుటిని శనివారం సాయంత్రం హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ వాజ్ పాయ్ గారు తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి కవితా సంపుటాలు సమాజానికి చాలా అవసరమని, మానవీయ విలువలతో కూడినటువంటి రచనలతో కవులంతా తమ రచన వ్యాసంగాన్ని కొనసాగించాలని అన్నారు. కుటుంబ బంధాలు,పరిసరాలు, సమాజము చూసిన ప్రతి సందర్భాన్ని కవితా మయం చేసే శక్తి గల కవయిత్రి మేరుగు అనురాధ అని ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావు గారు కలెక్టర్ కు కవయిత్రి అనురాధను పరిచయం చేశారు.
ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆత్మకూరు మండల ఎంఈఓ శ్రీ ఎన్. విజయ్ కుమార్, ఉపాధ్యాయులు మల్లికార్జున్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## హామీల అమలుకు డిమాండ్ చేస్తూ కాసిపేట మండలంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేత



**కాసిపేట,సెప్టెంబర్ 7:(మన మీ వార్త మండల ప్రతినిధి)**



కాసిపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా, ప్రజలకు ఇబ్బందికరంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వ భూ చట్టం 22ఏ (22ఊా) ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మరో వినతి పత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాసిపేట 2 ఇంక్లైన్ గనిలో ప్రమాదం.. నలుగురు కార్మికులకు తీవ్ర గాయాలు

**కాసిపేట, సెప్టెంబర్ 7:(మన మీ వార్త మండల ప్రతినిధి)**



మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లైన్ గనిలో జరిగిన ప్రమాదంలో నలుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. గనిలో మిడిల్ షిఫ్ట్ 18 డిస్ట్రిక్ట్ 22 లెవల్ నార్త్ బ్లాస్టింగ్ చేసిన సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బ్లాస్టింగ్ చేసిన అనంతరం తనిఖీలో భాగంగా మాన్ హోల్ కొడుతుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో జి.రమేష్, రాజ్ కుమార్, క్రాంతి కుమార్, పి.శ్రీనివాస్ అనే కార్మికులకు తీవ్ర



గాయాలయ్యాయి. క్షతగ్ర?రతుల పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.
అధికారులు త్వరగా పని చేయాలనే ఒత్తిడి, వేధింపులతో పాటు నాసిరకం సామాగ్రిని ఉపయోగించడం వల్లనే కార్మికులు ఈ ప్రమాదానికి గురయ్యారని తోటి కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## చలో అసెంబ్లీ కార్యక్రమం భగ్నం.. కాసిపేట మండలంలో బీజేపీ నేతల ముందస్తు అరెస్టు



**కాసిపేట, సెప్టెంబర్ 7 : (మన మీ వార్త మండల ప్రతినిధి)**

విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, కాసిపేట మండలంలో బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.
ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్, నాయకులు మీనుగు రమేష్‌లను కాసిపేట పోలీసులు అరెస్టు చేయగా, దేవాపూర్‌లో సంతోష్, బాలాజీలను కూడా ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ప్రజాస్వామ్య యువజన, విద్యార్థి సమస్యలపై పోరాడుతుంటే ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని బీజేపీ నాయకులు మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## స్థానికంగా ఉండని విద్యుత్ శాఖ ఏఈ.. కాసిపేట మండలంలో అస్తవ్యస్తంగా కరెంటు సరఫరా

**కాసిపేట, సెప్టెంబర్ 7: (మన మీ వార్త మండల ప్రతినిధి)**

కాసిపేట మండలంలో విద్యుత్ శాఖ ఏఈ స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో కరెంటు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని దుస్థితి నెలకొందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ప్రభుత్వం నుంచి అన్ని రకాల ఏజెన్సీ అలవెన్సులు పొందుతున్న అధికారులు మాత్రం స్థానికంగా ఉండకుండా పట్టణాలకే పరిమితమవుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ కోతలు, సాంకేతిక లోపాలు తలెత్తితే స్పందించే దిక్కులేకపోవడంతో నానా ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, విద్యుత్ శాఖ ఏఈ విధిగా హెడ్‌క్వార్టర్స్‌లో (స్థానికంగా) ఉండేలా చర్యలు తీసుకోవాలని, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# డ్రైనేజీలకు ప్రక్షాళన,ముళ్లపొదలకు తొలగింపు







**- ఆరో వార్డులో కౌన్సిలర్ పీతాంబర్ నాయక్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు**

**ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో సెప్టెంబరు 07 మీ వార్త**

వనపర్తి టౌన్ : వనపర్తి పట్టణంలోని ఆరో వార్డులో మెట్టుపల్లి లో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తూ కౌన్సిలర్ పీతాంబర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. వార్డులో చాలాకాలంగా పేరుకుపోయిన చెత్తాచెదారం, డ్రైనేజీల్లోని వ్యర్థాలను తొలగించడంతో పాటు, రోడ్లకు ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను జేసీబీ సహాయంతో తొలగించారు. డ్రైనేజీలు సరిగా శుభ్రం కాకపోవడంతో వర్షాలు కురిసిన సమయంలో మురుగునీరు రోడ్లపైకి చేరడం, దోమలు వృద్ధి చెందడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో వార్డులోని ప్రధాన డ్రైనేజీలను పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో జేసీబీతో పూడికను తొలగించే చర్యలు చేపట్టారు. ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు తొలగించడంతో రోడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా మారుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ప్రజల భాగస్వామ్యంతో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం,
ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు కూడా పాల్గొని శుభ్రత పనుల్లో భాగస్వాములయ్యారు. తమ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవడంతో పాటు డ్రైనేజీల్లో చెత్త వేయకుండా సహకరించాలని కౌన్సిలర్ పీతాంబర్ నాయక్ ప్రజలకు సూచించారు. కేవలం అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవడం మాత్రమే కాకుండా ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించినప్పుడే వార్డు పరిశుభ్రంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.వార్డులో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు డ్రైనేజీలను పరిశీలించి అవసరమైన చోట శుభ్రత చర్యలు చేపడతామని కౌన్సిలర్ తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న సమస్యలను గుర్తించి వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.పరిశుభ్రతే ప్రజారోగ్యానికి రక్షణ,మురుగునీటి నిల్వలు, చెత్తాచెదారం, ముళ్లపొదల కారణంగా దోమలు, ఇతర కీటకాలు పెరిగే అవకాశం ఉండటంతో పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఆరో వార్డులో చేపట్టిన ఈ శుభ్రత కార్యక్రమం ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలవాలని వారు కోరారు...

# మజ్లీస్‌తో రేవంత్ సంబంధం






**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మరో కీలక మలుపు తిరుగుతోందా? పాతబస్తీ రాజకీయాల నాడిని శాసించే మజ్లిస్ పార్టీ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అధికార, విపక్షాల్లో చర్చనీయాంశంగా మారాయి. సైదాబాద్ వద్ద నిర్మించిన నూతన స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ వేదిక ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది. ఒకే వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఒకరిపై ఒకరు కురిపించుకున్న ప్రశంసలు కేవలం అభివృద్ధి సంకేతాలు మాత్రమే కావని, రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త సమీకరణాల ఆరంభానికి సూచికలని విశ్లేషకులు భావిస్తున్నారు.గతంలో తాము బీఆర్ఎస్ కి మద్దతు ఇచ్చిన విషయాన్ని అంగీకరించిన అసదుద్దీన్, తెరవెనుక జరిగిన ఒక కీలక హెచ్చరికను బయటపెట్టారు. "రేవంత్ రెడ్డి దూకుడును అడ్డుకోకపోతే మీరంతా ఇళ్లలోనే కూర్చోవాల్సి వస్తుందని నేను స్వయంగా కేసీఆర్‌కు పదే పదే చెప్పాను" అని వ్యాఖ్యానించడం ద్వారా గత ప్రభుత్వ పతనానికి రేవంత్ దూకుడే కారణమనే అంశాన్ని నొక్కిచెప్పారు. ఇది బీఆర్ఎస్ వైఫల్యాన్ని ఎత్తిచూపడమే కాకుండా, రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమకు ఇచ్చిన భారీ సర్టిఫికెట్‌గా నిలిచింది.అసదుద్దీన్ ప్రసంగంలో అత్యంత కీలకమైన రాజకీయ కోణం.. పార్టీని కాదని రేవంత్ రెడ్డి వ్యక్తిత్వాన్ని ఆయన సమర్థించడం. "నేను మద్దతు ఇస్తున్నది రేవంత్ రెడ్డికి మాత్రమే, కాంగ్రెస్ పార్టీకి కాదు" అని కుండబద్దలు కొట్టారు. సాధారణంగా ఎంఐఎం అధికారంలో ఉన్న పార్టీలతో సత్సంబంధాలు నెరపుతుందనే ఒక ముద్ర ఉంది. అయితే ఈసారి అసదుద్దీన్ కాంగ్రెస్ హైకమాండ్‌కు లేదా హస్తం పార్టీ సిద్ధాంతాలకు కాకుండా, నేరుగా సీఎం రేవంత్ రెడ్డి పాలనా శైలికే తమ బాసట అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ సహా సమగ్ర తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అంతేకాదు, రేవంత్ రెడ్డి మరీ ఎక్కువ మర్యాదస్తుడిగా మారిపోయారని, గతంలో మాదిరి దూకుడును ప్రదర్శిస్తూ ప్రజల్లోకి రావాలని హితవు పలికారు.మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అసదుద్దీన్ ఓవైసీ, అక్బరుద్దీన్ ఓవైసీలపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశభక్తి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు అసదుద్దీన్ ఏమాత్రం తీసిపోరని రేవంత్ తేల్చిచెప్పారు. కొందరు కావాలనే అసద్‌పై, ఎంఐఎంపై దేశద్రోహ ముద్ర వేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో అసదుద్దీన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్న రేవంత్, ఓల్డ్ సిటీ సమగ్ర పురోగతికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. తాను సీఎం అయ్యాక ఓవైసీ సోదరులతో పాతబస్తీ అభివృద్ధి ప్రణాళికలపై చర్చించానని గుర్తుచేశారు. పాతబస్తీ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీ అసద్ ఇచ్చే ఏ ప్రతిపాదనలనైనా తక్షణమే పరిశీలించి నిధులు విడుదల చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆ వేదికపైనే రేవంత్ ఆదేశించారు.కాంగ్రెస్ పార్టీని పక్కనపెట్టి కేవలం రేవంత్ రెడ్డికే మద్దతు ప్రకటించడం ద్వారా అసదుద్దీన్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఇది ఒకవైపు కాంగ్రెస్‌తో తాము పూర్తిగా కలిసిపోలేదని మజ్లిస్ క్యాడర్‌కు స్పష్టం చేస్తూనే, మరోవైపు ప్రభుత్వ సారథి అయిన రేవంత్‌తో తమ బంధం అత్యంత పటిష్టంగా ఉందనే సందేశాన్ని ఇచ్చింది. అటు రేవంత్ రెడ్డి కూడా హైదరాబాద్ రాజకీయాల్లో పాతబస్తీ మద్దతును సంపూర్ణంగా తన ఖాతాలో వేసుకుంటూ, ప్రభుత్వంలో తన పట్టును, ఇమేజ్‌ను మరింత పటిష్టం చేసుకున్నారు. ఈ క్రమంలో ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు గట్టి హెచ్చరిక పంపడమే కాక, హైదరాబాద్ వేదికగా తిరుగులేని రాజకీయ శక్తిగా తాము కొనసాగుతామని రేవంత్-ఓవైసీల ద్వయం ఈ సభ ద్వారా చాటిచెప్పింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం సొంత ఇంటి కల నెరవేర్చింది

**సీనియర్ నాయకులు దేశిని కోటి.**



**జమ్మికుంట,** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో నాలుగో వార్డులో లాడే శ్యామ్ రావు, ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమాలలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఇల్లు కట్టుకోవాలని తనకంటూ సొంత ఇల్లు ఉండాలని శ్యామ్ రావు కు ఆశ ఉండేది కానీ తన ఆర్థిక పరిస్థితుల వల్ల కట్టుకోలేకపోయారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తనకు ఇందిరమ్మ ఇల్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు సహకారంతో ఇల్లు మంజూరు కావడం జరిగింది, ఆరు నెలల్లోనే ఇల్లు కట్టుకొని సోమవారం రోజున గృహప్రవేశానికి మమ్మల్ని అందరినీ ఆహ్వానించి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి నా కల నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబుకు పాదాభివందనాలు అని కంటి తడి పెట్టిన శ్యామ్ రావు దంపతులు, నిరుపేద కుటుంబాలకు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది మాటలు కాదు చేతుల్లో చూయించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు, నాయకత్వంలో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కానీ డబుల్ బెడ్ రూములు కానీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గాని పట్టణాలలో గ్రామాలలో అభివృద్ధి జరుగుతున్నాయి, అలాంటి గొప్ప నాయకున్ని మనందరం రానున్న రోజుల్లో దీవించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి కోరారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సిలర్ కుడాది తిరుపతి,మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న, పట్టణ కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్, నాలుగో వార్డ్ అధ్యక్షులు టెంకూరాల కిషోర్, రాజేష్, లడే రామారావు, సాయినాథ్ యూత్ అసోసియేషన్ కందారపు రాజేష్, బలబత్తుల శ్రీకాంత్, గోపి, శ్రీధర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర

ఎస్ఐఆర్‌ను ఆయుధంగా చేసుకుని తెలంగాణ రాష్ట్రంలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ ఏకమై మోదీ సర్కారుపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ ఉపాధ్యక్షుడు, సీపీఎం సీనియర్ నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్‌లపై విమర్శలు చేశారు.



**పేదలు, గిరిజనులు ఓట్లు తొలగించే కుట్ర**

రాష్ట్రంలో పేదలు, గిరిజనుల ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నుంచి వలస వెళ్లిన వేల మంది పేదల ఓట్లను ఈసీ తొలగిస్తోందని ఆరోపించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీ వ్యతిరేకుల ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. తెలంగాణలో కోటి ఓట్లు(33 శాతం) తొలగిస్తున్నప్పటికీ బీఆర్ఎస్ నోరెత్తకపోవడాన్ని తప్పుపట్టారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ ఏకమై మోదీ ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వారి(కమ్యూనిస్టుల) సహకారంతోనే హస్తం పార్టీ చేసిన పోరాటాల వల్ల మోదీ నల్లచట్టాలను వెనక్కు తీసుకున్నారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇవాళ్టి ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. ఓట్ల తొలగింపుపై అంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎర్రజెండాను చూస్తే పేదోడికి ఒక నమ్మకం అని రేవంత్ రెడ్డి అన్నారు. దేశానికి మోదీ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి అని అన్నారు. ఆయన ఓటమే కమ్యూనిస్టుల గెలుపు అని వ్యాఖ్యానించారు. కమ్యూనిస్టులు లేవనెత్తే సహేతుకమైన సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. సారంపల్లి మల్లారెడ్డి పేరు రైతులకు సంబంధించిన ఏదైనా సంస్థకు పెడతామని రేవంత్ రెడ్డి వటటల్లడించారు.

"తెలంగాణలో సర్ ప్రక్రియ మొదలవ్వకముందు ప్రధాన ప్రతిపక్షం మాట్లాడింది. కోటి ఓట్లు తొలగించిన తర్వాత సర్‌కు వ్యతిరేకంగా వారు ఒక్కమాట కూడా మాట్లాడటం లేదు. బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రధాన ప్రతిపక్షం ఆ అంశాన్ని లేవనెత్తడం లేదు. 2029లో జరగబోవు ఎన్నికల్లో నరేంద్రమోదీ ఓటమికి ఈ ఓట్లతోనే పునాది పడుతుంది. ఈ ఓట్లు తొలగిస్తే మోదీకి వెయ్యేనుగుల బలం చేకూరుతుంది. ఎన్నికలు ఎప్పుడో ఉన్నాయి అప్పుడు చూద్దామనుకోవద్దు. గెలుపోటములను నిర్ణయించేంది ఎస్ఐఆర్'

**సారంపల్లి అంటే నాకు అపారమైన గౌరవం :** వ్యవసాయం గురించి సాధికారంగా మాట్లాడగలిగిన వ్యక్తి సారంపల్లి మల్లారెడ్డి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భూమిలోని సారం నుంచి మొదలుపెట్టి నీరు, విత్తనం, పెట్టుబడి, పంట, గిట్టుబాటు ధర.. అన్ని అంశాలు కూలంకషంగా చెప్పేవారని గుర్తుచేశారు. వ్యవసాయం గురించి అవగాహన కోసం సారంపల్లి మల్లారెడ్డి రాసిన పుస్తకాలు చదివానని తెలిపారు. సారంపల్లి మల్లారెడ్డిని తక్కువసార్లే కలిసినప్పటికీ, ఆయన అంటే అపారమైన గౌరవం ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిస్టుల పోరాటాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడ్డాయని చెప్పారు. దున్నేవాడితే భూమి అంటూ ఎన్నో రైతు సమస్యలపై కమ్యూనిస్టులు పోరాడారని రేవంత్ రెడ్డి కొనియాడారు. కమ్యూనిస్టులు అంటే తనకు పరోక్షంగా చాలా అభిమానమని వివరించారు. అసైన్డ్?, పోడు పట్టాలు దక్కాయంటే పోరాటం కమ్యూనిస్టులది, పరిష్కారం కాంగ్రెస్?దని వివరించారు. వారి ఉద్యమాల ఫలితంగానే కాంగ్రెస్ అనేక చట్టాలు తెచ్చిందని గుర్తుచేశారు.

# ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవద్దు

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీలోకి ప్రవేశించే సమయంలో పోలీసులు అడ్డుకున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై జస్టిస్ టి.మాధవీ దేవీ విచారణ చేపట్టారు. పోలీసులు అడ్డుకోవడంతోపాటు దాడి చేశారని పిటీషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ దాడిలో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గాయపడ్డారన్నారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పట్ల అనుచితంగా ప్రవర్తించారని కోర్టుకు తెలిపారు అసెంబ్లీలోకి ఎమ్మెల్యేలు ఎలాంటి ప్లకార్లు లేదా దుస్తులపై రాతలు రాసుకొని వెళ్లకూడదనే నిబంధనలున్నాయని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నలుపు రంగు టీషర్ట్?లపై కొన్ని రాతలతో వెళ్తున్న కారణంగానే పోలీసులు అడ్డుకున్నారని హోంశాఖ జీపీ మహేశ్ రాజే కోర్టుకు తెలిపారు. దీనికి సంబంధించి మరిన్ని వివరాలను పోలీసుల నుంచి తెలుసుకోవడానికి సమయం కావాలని హోంశాఖ జీపీ కోరారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు, అసెంబ్లీలోకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదావేసింది.




**తొలిరోజు ఉద్రిక్త వాతావరణం :**

తెలంగాణ శాసనసభ వర్షాకాల ప్రారంభం రోజునే తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని ఆరోపిస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు నల్ల టీషర్ట్?లతో అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్దకు చేరుకున్నారు. దీంతోపాటు హామీలు అమలు సహా ఇతర సమస్యలపై బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీలు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చాయి. దీంతో అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్ద ఉద్రిక్త వాతావరణ నెలకొంది. అసెంబ్లీ గేటు వద్దకు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న నినాదాలు రాసి ఉన్న టీషర్ట్?లు, ప్లకార్డులను పట్టుకొని బీఆర్?ఎస్? సభ్యులు రావడంతో పోలీసులు వారిని నిలువరించారు. దీనిపై హరీశ్?రావు సహా ఇతర భారత రాష్ట్ర సమితి శాసనసభ్యులు పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం టీషర్ట్?లు విప్పేసి, బనియన్లతో నిరసన తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్?ఎస్? ప్రజాప్రతినిధుల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. మాజీమంత్రి జగదీష్?రెడ్డి స్పృహ కోల్పోగా, కేటీఆర్, హరీశ్ సహా మరికొంత మందికి గాయాలయ్యాయి.

**కన్నీరుపెట్టిన బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే :**

ఇదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు పోలీసులను దాటుకొని అసెంబ్లీ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు మధును బలవంతంగా నిగ్రహించారు. ఆగ్రహంతో ఊగిపోయిన మధు అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ ఘర్షణలో పోలీసులు తనతో అమానుషంగా ప్రవర్తించారంటూ గులాబీ పార్టీ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆరోపించారు. అక్కడే కన్నీటిపర్యంతం అయ్యారు. దీనిపై మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా ఫైర్ అయ్యారు. సీఎంకు మహిళలంటే గౌరవం లేదని మండిపడ్డారు. రాష్ట్ర మహిళలకు సీఎం రేవంత్?రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కూడా స్పందించారు. నల్ల టీషర్ట్?లు ధరించడంతోనే ప్రతిపక్ష పార్టీ సభ్యులను అడ్డుకున్నామన్న వ్యాఖ్యల్లో నిజం లేదని డీసీపీ శిల్పవల్లి వెల్లడించారు. టీషర్ట్?లపై అభ్యంతరకర పదాలు ఉన్నాయన్నారు. బీఆర్?ఎస్? ప్రజాప్రతినిధులతో పోలీసులు అసభ్యంగా ప్రవర్తించలేదని స్పష్టం చేశారు. అయితే పోలీసులపై వచ్చిన ఆరోపణలను పరిశీలన చేస్తామన్నారు.

**హైకోర్టుకు బీఆర్ఎస్ :**

ఈ మొత్తం వ్యవహారంపై భారత రాష్ట్ర సమితి హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్?పై విచారణ చేపట్టిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని ఆదేశించింది. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలంటూ హోంశాఖకు నోటీసులు ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలపాటు వాయిదా వేసింది.

# మండలి కోసం పోటా పోటీ

**వరంగల్ :** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, త్వరలో జరగనున్న పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. వచ్చే ఏడాది మార్చి నెలలో జరగనున్న మహబూబ్‌నగర్- హైదరాబాద్- రంగారెడ్డి, అలాగే నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల వేడి గాంధీభవన్‌లో ఇప్పుడే మొదలైంది. అక్టోబర్ నెల నుంచి ఓటరు నమోదు కార్యక్రమాలు ప్రారంభం కానుండటంతో, అధికార పార్టీలో టికెట్ ఆశిస్తున్న నేతల హడావిడి పీక్స్‌కు చేరింది. ఈ రెండు పట్టభద్రుల స్థానాల పరిధిలో ఉమ్మడి ఆరు జిల్లాలు ఉన్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి మినహా మిగిలిన నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని మెజారిటీ అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. పట్టభద్రుల తీర్పు ప్రభుత్వ పనితీరుకు రెఫరెండంగా మారే అవకాశం ఉండటంతో, ఫలితం తేడా వస్తే భవిష్యత్ ఎన్నికలపై ప్రభావం పడుతుందన్న అంచనాతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకున్నారు. ఈ క్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు కీలక మంత్రులు అభ్యర్థుల ఎంపికపై ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి నాలుగు పేర్లతో కూడిన షార్ట్‌లిస్ట్‌ను అధిష్ఠానానికి పంపేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మహబూబ్ నగర్- రంగారెడ్డి-హైదరాబాద్ స్థానానికి ఆశావహులు పెద్దఎత్తున పోటీ పడుతున్నారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సంప్రదింపులు జరిపి జాబితా రూపొందించారు. పార్టీ సీనియర్ నేత, మీడియా అండ్ కమ్యూనికేషన్స్ విభాగం మాజీ చైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డికి ఉపాధ్యాయ సంఘాల నేపథ్యం ఉంది. ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ పేరు కూడా పరిశీలనలో ఉన్నాయి. టీశాట్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, బీసీ నేత గౌరి సతీష్, షాప్ మాజీ చైర్మన్ శివసేనారెడ్డితో పాటు కాలుష్య నియంత్రణ మండలి బోర్డు సభ్యుడు రాకూర్ బాలాసింగ్ పేర్లను కూడా పార్టీ నాయకత్వం పరిశీలిస్తోంది. ఇక నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క ప్రత్యేకంగా భేటీ అయ్యారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆర్టీఐ కమిషనర్ పి.వి. శ్రీనివాస్, నల్గొండ డీసీసీ అధ్యక్షుడు కైలాష్ నేత పేర్లు ప్రముఖంగా ఉన్నాయి. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి పోటీ చేసిన ఇందిర, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్, పార్టీ నేత లోకేష్ యాదవ్, ఖమ్మం విద్యాసంస్థల అధినేత మొండిం కిరణ్‌కుమార్ ఆశావహుల జాబితాలో ఉన్నారు. మరోవైపు పొత్తులో భాగంగా ఈ సీటు తమకు కేటాయించాలని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం కోరుతుండటం గమనార్హం. పట్టభద్రుల స్థానాలతో పాటు నవంబర్, డిసెంబర్ నెలల్లో నాలుగు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ సీట్లు భర్తీకి రానున్నాయి. ప్రస్తుత ఎమ్మెల్సీలు గోరటి వెంకన్న, బస్వరాజు సారయ్య, బొగ్గారపు దయానంద్‌ల పదవీకాలం నవంబర్ 14న ముగియనుంది. డిసెంబర్ 18న మధుసూదనాచారి పదవీకాలం పూర్తవుతుంది. ఈ నాలుగు నామినేటెడ్ స్థానాలు కూడా అధికార కాంగ్రెస్ ఖాతాలోకే వెళ్లనున్నాయి. కళాకారుల కోటాలో సీఎంతో సన్నిహిత సంబంధాలున్న గోరటి వెంకన్నను మళ్లీ కొనసాగిస్తారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్ ద్వారా నామినేట్ అయి ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్న బస్వరాజు సారయ్య మళ్లీ అవకాశం ఆశిస్తున్నారు. మరోవైపు సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి, కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం పేర్లు గవర్నర్ కోటా రేసులో బలంగా వినిపిస్తున్నాయి. సామాజిక సమీకరణాలు, గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. గ్రౌండ్ రియాలిటీని బేరీజు వేసుకుంటూ, ఆశావహుల అసంతృప్తి పార్టీపై పడకుండా శాసనమండలి పోరులో క్లీన్‌స్వీప్ చేయడమే లక్ష్యంగా హస్తం పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది.

## ఎస్ఐఆర్ గడువు పొడిగింపు

-మొదటిపేజీ తరువాయి

సమగ్ర సవరణ (సర్) మొదటి నుంచి గందరగోళంగా ఉంది. ఎన్యూమరేషన్ సమయంలోనే అనేక ఇబ్బందులు తలెత్తగా, ప్రస్తుతం నోటీసుల ప్రక్రియ కూడా అలానే సాగుతోంది. బీఎల్‌వోల అవగాహన లోపం, నిర్లక్ష్యం అనేక చోట్ల కనిపిస్తోంది. దీంతో అభ్యంతరాలు, క్లెయిమ్?ల స్వీకరణ కూడా మందకొడిగా సాగుతోంది. ఇంటింటికి వెళ్లి ఓటర్లకు నోటీసులు అందించాలని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నా, క్షేత్రస్థాయి సిబ్బంది మాత్రం, కొన్ని చోట్ల నోటీసులు నేరుగా అందిస్తూ, మరికొన్ని చోట్ల ఫోన్ చేసి నోటీసులు తీసుకెళ్లాలని చెబుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీనికి తోడు ప్రజల్లోను అవగాహన లోపం కనిపిస్తోంది. కొన్ని చోట్ల భారీగా నోటీసులు జారీ చేసింది. చాలా తక్కువ మంది మాత్రమే హియరింగ్‌కు హాజరవుతున్నారు.

**బీఎల్‌వోల నిర్లక్ష్యం**

విచారణ తేదీ నాటికి వారం రోజుల ముందుగానే ఓటర్లకు నేరుగా నోటీసులు ఇవ్వాల్సి ఉన్నా, బీఎల్‌వోలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు నోటీసులకు బదులిచ్చేందుకు ఏయే డాక్యుమెంట్స్ అవసరమో, ఓటర్లకు సరైన అవగాహన లేకపోవడమూ గందరగోళానికి కారణంగా తెలుస్తోంది. దీంతో విచారణకు కూడా హాజరుకావడం లేదని సమాచారం. ఇప్పటికి 47.79 లక్షల మందికి నోటీసులు జారీ అయ్యాయి. అయితే అందులో ఏకంగా 32 లక్షల మంది నుంచి సమాధానం రాలేదని తెలుస్తోంది. దీంతో వారికి మరోసారి నోటీసులు ఇస్తున్నారు. ఓటర్ల ఫైనల్ లిస్ట్‌లో పేరు ఉండాలంటే కచ్చితంగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## చర్చకు మేం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

అవమానం జరిగిందని, ఆ అంశంపై చర్చ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ముందుగా 22ఏ పై చర్చ జరపాలని బీజేపీ డిమాండ్ చేసింది. కమలం సభ్యుల తీరును ముఖ్యమంత్రి తప్పుపట్టారు. బీఆర్ఎస్ నేతల అపవాదును బీజేపీ నేతలు ఎందుకు మోస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. స్పీకర్‌కు అవమానం జరిగిన ఈరోజు తెలంగాణకు చీకటి రోజు అని, ఈరోజు నాలుగు కోట్ల ప్రజలకు అవమానం జరిగిన రోజు అని సీఎం ప్రకటించారు. కేసీఆర్ తన ఎమ్మెల్యేలను నిన్న పిలిపించుకుని స్పీకర్‌పై ఉసిగొల్పారని ఆరోపించారు. ఇది అనాలోచితంగా జరిగిన చర్య కాదని, పథకం ప్రకారం జరిగిందేనని పేర్కొన్నారు.

స్పీకర్‌ను అవమానించడమంటే వైద్యం చేసే వైద్యుడినే గాయపరిచినట్టు ఉందని సీఎం అన్నారు. సభాపతికి జరిగిన అవమానం సభకు జరిగిన అవమానంగానే భావించాలని, స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చ తర్వాత ఏ అంశంపైనైనా చర్చిద్దామని తెలిపారు.

"స్పీకర్‌కు జరిగిన అవమానం సభకు జరిగిన అవమానంగానే భావించాలి. స్వాతంత్ర భారతంలో ఇలాంటి అవమానం గతంలో ఎప్పుడూ జరగలేదు. ఇలాంటి భాష వాడిన సభ్యుడిని డిస్మిస్ చేయాలి. ఇలాంటి వాటిని క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండదు. అసభ్యకర భాషను వాడిన సభ్యుడి చేత కేసీఆర్ రాజీనామా చేయించాలి"

**అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని బర్తరఫ్ చేయాలి**

సీఎం వ్యాఖ్యలపై బీజేపీ సభ్యులు స్పందించారు. స్పీకర్‌పై తాతా మధు వాడిన భాషను తమ పార్టీ ఖండిస్తోందని బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. స్పీకర్‌పై అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని బర్తరఫ్ చేయాలన్నారు. తాతా మధు వ్యాఖ్యలకు బాధ్యతగా కేసీఆర్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**కేసీఆర్ క్షమాపణ చెప్పాలి**

బీఆర్ఎస్ సభ్యుల తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు మంత్రి సీతక్క. స్పీకర్‌పై అత్యంత హేయమైన భాష వినియోగించారని, ఆ సభ్యులపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. తాతా మధు వ్యాఖ్యలకు బాధ్యత వహించి కేసీఆర్ క్షమాపణ చెప్పాలన్నారు.

## రణరంగం..



-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ నడుమ సభ లోపలా, బయటా ఆరోపణలు, విమర్శలు, పరస్పర సవాళ్లకు తెరతీశాయి.

**టీషర్టు విప్పి లోనికి అనుమతించాలన్న హరీశ్‌రావు**

సోమవారం ఉదయం 9 గంటలకు అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్కు వద్ద ఉన్న అమరుల స్తూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలులు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు నేతృత్వంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశాలకు హాజరయ్యేందుకు నల్లని టీషర్టులు ధరించి, నినాదాలు చేస్తూ అసెంబ్లీ మెయిన్ గేటు వద్దకు చేరుకున్నారు. 'హామీల అమల్లో కాంగ్రెస్ వైఫల్యం.. వెయ్యి రోజుల పాలన నిష్ఫలం' అంటూ టీషర్టులపై నినాదాలు ఉండటంతో పోలీసులు అభ్యంతరం తెలిపారు. బీఆర్ఎస్ సభ్యులు లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో మెయిన్ గేటు వద్ద బైఠాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. అసెంబ్లీలోకి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో హరీశ్శురావు వాగ్వివాదానికి దిగారు. ఆ సమయంలో జరిగిన తోపులాటలో హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి కిందపడిపోయారు. దీంతో ఆగ్రహించిన హరీశ్‌రావు తాను ధరించిన నల్ల టీ షర్టును విప్పి విసిరేశారు. ఎలాంటి నినాదాలు లేనందున తనును అసెంబ్లీలోకి వెళ్లేందుకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి కూడా టీషర్టులు విప్పి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును పోలీసు వాహనంలో తెలంగాణ భవన్‌కు తరలించారు.

**మహిళా నేతల ఆవేదన**

అసెంబ్లీ వద్ద పోలీసుల తోపులాటలో హరీశ్‌రావుతో పాటు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి కిందపడిపోయారు. జగదీశ్‌రెడ్డి అస్వస్థతకు గురికాగా.. ఎమ్మెల్యేలు సుదీర్‌రెడ్డి, గంగుల కమలాకర్ తదితరులు సపర్యలు చేశారు. మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. కేటీఆర్‌ను పోలీసులు బలవంతంగా వాహనంలోకి ఎక్కించడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి పోలీసుల తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు జుట్టు పట్టుకుని, గొంతు నొక్కారని సబిత ఆరోపించగా, తన చీర లాగారంటూ సునీత కన్నీటి పర్యంతమయ్యారు. సబిత, సునీత, కోవా లక్ష్మితో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాధవరం కృష్ణారావు తదితరులు అసెంబ్లీ గేటు వద్ద బైఠాయించగా వారినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512